వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం20, నవంబర్, 2022 16 పేజీలు

## ఆహారభద్రత చట్టం పక్కాగా అమలుకు చర్యలు



జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య 16లో..

# పథకాలు ఘనం.. ప్రచారం శూన్యం




పేదలకు బీమాతో ప్రయోజనాలు

అగాహన కల్పిస్తేనే ఫలితాలు

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త :** పేదలకు సామాజిక భద్రత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల ద్వారా పలు బీమా ప్రయోజన పథకాలు ప్రవేశపెట్టింది. అవి ప్రయోజనకంగా ఉన్నప్పటికీ ప్రచార లోపంతో పేదలకు దూరంగా ఉన్నాయి. కనీస బీమా సౌకర్యంతో పాటు వృద్ధాప్యంలో ఎవరిపైనా ఆధారపడకుండా పింఛన్ వచ్చేలా కేంద్ర ప్రభుత్వం వివిధ ప్రయోజనాలను కల్పిస్తోంది. ఇందులో ముఖ్యంగా ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, సురక్షా బీమా యోజన. అటల్ పింఛన్, జన్ ధన్ యోజన తదితర పథకాలు ఉన్నాయి. వీటిపై అవగాహన లేకపోవడం తో ప్రజలు పథకాలను సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. జిల్లాలోని ఆయా బ్యాంకుల్లో లక్షల మంది ఖాతాదారులు ఉన్నారు. ప్రతి బ్యాంకులో కేంద్ర ప్రభుత్వం పథకాలు ప్రారంభించగా ఖాతాదారులకు అవగాహన లేకపోవడం, ప్రచార లోపంతో వాటి ఫలాలను పొందలేకపోతున్నారు.

2లో...







## నిషేధిత మందులతో.. తస్మాత్ జాగ్రత్త

వైద్యుల సూచన మేరకే వినియోగం

సమస్యలు తలెత్తకుండా అప్రమత్తం

హెచ్చరిస్తున్న వైద్య నిపుణులు

అమ్మో దగ్గు మందుపై జర భద్రం



**జనగామ, ప్రభాతవార్త:** సాధారణంగా చాలా మంది తల్లిదండ్రులు చిన్న పిల్లలకు వ్యాధి సంక్రమించినప్పుడు పరిగెత్తుకుంటూ వైద్యులను ఆశ్రయిస్తుంటారు. నిత్యం బిజీ సందర్భాల్లో వైద్యుల వద్దకు వెళ్లినప్పుడు అక్కడ ఉన్న పరిస్థితులను బట్టి వైద్యులను సంప్రదించడానికి సమయం దొరకక వేచిచూడాల్సిన పరిస్థితులు చవిచూస్తున్నారు. చిన్నపాటి జబ్బు సోకిన వెంటనే ఆదుర్తగా కొన్ని సందర్భాల్లో సమీపంలోని మెడికల్

2 లో..

## తప్పును సరిదిద్దుకోవడం పునర్జన్మలాంటిది




9లో..

**మత్తుకు బానిసైన యువతకు విముక్తి**
**వరంగల్ పోలీస్ కమీషనర్ డా.తరుణ్ జోషి**

వరంగల్ క్రైం,ప్రభాతవార్త: మత్తుకు బానిసైన యువత చేసిన తప్పును దిద్దుకుని సరైన మార్గంలో నడవాలని వరంగల్ పోలీస్ కమీషనర్ డా.తరుణ్ జోషి యువతకు పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ భూమికి హద్దుల గుర్తింపు

**వార్త కథనానికి స్పందన**

ప్రభాతవార్త ప్రతినిధి– వరంగల్: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో మహబూబాబాద్ ప్రధాన రహదారి ప్రక్కన సర్వే నెంబర్ 215 ప్రభుత్వం భూమిపై రియాల్టర్ల కన్ను



16లో..

## ఓటరు జాబితా పారదర్శకంగా ఉండాలి

**ఓటర్ రోల్ పరిశీలకులు భారతి నాయక్**

**ములుగు టౌన్, ప్రభాతవార్త** ఓటరు జాబితాలో ఓటరు నమోదు మార్పు, చేర్పులకై నిర్వహిస్తున్న స్పెషల్ సమ్మరి రివిజన్ కార్యక్రమాన్ని ఓటర్లతో పాటు పొలిటికల్ పార్టీలు సద్వినియోగం చేసుకోవాలని ఓటరు రోల్ పరిశీలకులు భారతి నాయక్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ పందిరంలో ఓటరు రోల్ పరిశీలకులు భారతి నాయక్, కలెక్టర్ ఎస్.కృష్ణ ఆదిత్యతో కలిసి ఆల్ పార్టీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.



16లో..

# పథకాలు ఘనం.. ప్రచారం శూన్యం

(మొదటి పేజీ తరువాయి..)

**ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన పథకం....**

ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన పథకం ద్వారా దేశంలోని ప్రతి వ్యక్తికి జీరో అకౌంట్ అందించడం లక్ష్యం. ఎటువంటి డబ్బు జమ చేయకుండా బ్యాంకుల ద్వారా ఈ ఖాతాలను తీయవచ్చు. ఖాతాదారుడికి డెబిట్ కార్డుతో పాటు లావాదేవీలకు అనుగుణంగా రూ. 5 వేల ఓవర్ డ్రాఫ్టు సౌకర్యం ఉంటుంది. కనీసం 90 రోజులకు ఒకసారి కార్డు ద్వారా లావాదేవీలను నిర్వహించుకోవాలి. ప్రమాదంలో మృతి చెందితే లక్ష రూపాయలు, శాశ్వత వికలాంగులు, అయితే రూ. 30 వేల భీమా వర్తిస్తుంది. ఆరు నెలల ఖాతాల నిర్వహణ సక్రమంగా ఉంటే ఓవర్ డ్రాఫ్టు సౌకర్యం కల్పిస్తారు.

**ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన పథకాలు....**

ఏడాదికి కేవలం రూ. 20 ప్రీమియంతో జీవనజ్యోతి, సురక్షా భీమా యోజన పథకంలో అందుబాటులో ఉంది. 18 ఏళ్ల నుండి 70 ఏళ్ల వృద్ధు లు సైతం ఈ పథకం ద్వారా భీమా నమోదు చేసుకోవచ్చు. ఈ పథకం ద్వారా రూ. 2 లక్షల ప్రమాద భీమా లభిస్తుంది.

**అటల్ పెన్షన్ యోజన పథకం....**

అటల్ పెన్షన్ యోజన పథకం ద్వారా కార్మికులకు, ప్రైవేట్, ఇతర ఉద్యోగాలు చేసే వారికి వృద్దాప్యంలో ఫించన్ వచ్చే పథకం ఇది. 18 ఏళ్ల నుండి 40 వేళ్ల వరకు ప్రతి ఏడాది వారి వయస్సును బట్టి రూ. 42 నుండి రూ. 210 వరకు ప్రీమియం చెల్లించాలి. ఇలా 20 ఏళ్లు చెల్లిస్తే నెలకు రూ. 5 వేలు పెన్షన్ పొంద వచ్చు. ఈ ఫించన్ పథకంలో లబ్దిదారుడు మృతి చెంది తే ప్రీమియం వడ్డీతో సహా కుటుంబ సభ్యులకు చెల్లిస్తారు.

**ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం....**

ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన పథకంలో భాగంగా ఖాతాదారులు రూ. 436 ప్రతి ఏటా ప్రీమియంగా చెల్లిస్తే రూ. 2 లక్షల వరకు సహజ మరణానికి భీమా వర్తిస్తుంది. పాలసీదారుడు ప్రమాదవశాత్తు మృతి చెందినా, గాయపడినా భీమా వర్తిస్తుంది. ఖాతాదారుడు చేరిన నాటి నుండి ఏటా వారి ఖాతా నుండి ప్రీమియాన్ని మినహాయించుకుంటారు. 18 ఏళ్ల నుండి 50 ఏళ్ల వయస్సున్న ఖాతాదారులు ఇందులో చేరవచ్చు.

# నిషేధిత మందులు తస్మాత్ జాగ్రత్త

(మొదటి పేజీ తరువాయి..)

దుకాణాలను ఆశ్రయించి ఉపశమనం కోసం మందులను కొనుగోలు చేస్తుంటారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో సైతం వైద్యం లభించక తెలిసి, తెలియని సందర్భాల్లో గ్రామీణ వైద్యుడే దిక్కు అన్న చందంగా ప్రజలు వారిని ఆశ్రయిస్తుంటారు. వాస్తవంగా వ్యాధి సోకిన వెంటనే వైద్యుడిని సంప్రదించి మందుల చీటి రాసిన తరువాతనే మెడికల్ దుకాణాలలో మందులను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. వైద్యుల సూచన మేరకే వాడాల్సిన మందులు పిల్లలకు వాడుతున్న సందర్భాల్లో జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. వైద్య నిపుణులు హెచ్చరిసున్న నివేదికలను బట్టి చూస్తే దగ్గు మందు విషయంలో పిల్లల పట్ల ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలి. నిషేదత మందులు తస్మాత్ జాగ్రత్త అంటూ వైద్య నిపుణులు తెలుపుతున్నారు. 1980లో నిషేదించిన మందులను పరిశీలిస్తే పిల్లలకు జలుబు, దగ్గులకు సంబంధించిన సిరఫ్‌ల విషయాల్లో జాగ్రత్తలు పాటించాల్సి ఉంది. చిన్న పిల్లలకు దగ్గు, జలుబు వచ్చినప్పుడు వైద్యుడిని సంప్రదిస్తారు. డాక్టర్‌లు రాసిన ప్రిస్క్రిప్షన్‌ను భద్రంగా పెట్టుకుంటారు. ఆరు నెలలు తరువాత లేక కొన్ని రోజుల తరువాత పిల్లలకు జలుబు, దగ్గు వంటి అనారోగ్య సమస్యలు తలెత్తిన సందర్భాల్లో గుర్తుకు వస్తాయి. గతంలో వైద్యులు రాసిన ప్రిస్క్రిప్షన్ ఆధారంగా సిరఫ్‌లను వాడటం చాలా మంది తల్లిదండ్రులు పాటిస్తుంటారు. ఈ విషయాల్లో మరి కొందరు ఏకంగా సొంత నిర్ణయాలు తీసుకునే సందర్భాల్లో మెడికల్ దుకాణాల వారి సూచన మేరకు పిల్లలకు వాడుతున్న సిరఫ్‌లు చాలా ప్రమాదకరం అని తెలుసుకోకపోవడం అమాయకత్వానికి నిదర్శనం. చిన్న పిల్లల వైద్య నిపుణులు పిల్లల ఆరోగ్య విషయాల్లో అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకతను చెబుతున్నారు. తాజాగా ఆఫ్రికాలోని గాంబియా దేశంలో దగ్గు సిరఫ్‌తో 66 మంది చిన్నారులు మృత్యువాత పడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వైద్యులు చిన్న పిల్లల తల్లిదండ్రులకు వివిధ రకాల హెచ్చరికలు, సూచనలు చేస్తున్నారు. ఏడాది లోపు పిల్లలకు కోల్డ్‌కఫ్ సిరఫ్‌ను అసలే వాడకూడదని, దీని స్థానంలో నాసోక్లియర్ సెలెన్ నాజిల్ డ్రాప్స్ వంటివి వాడాల్సి ఉంటుంది. ఇదే సందర్భంలో పెద్దలు వాడే కాప్ సిరప్స్ పిల్లలకు ఎట్టి పరిస్థితులలో వినియోగించకూడదు. వాస్తవంగా పిల్లలలో దగ్గు సోకినప్పుడు మూడు నాలుగు రోజులు పెరిగి క్రమంగా తగ్గుతుంది. ప్రధానంగా నీరు ఎక్కువగా తాగిస్తే దగ్గు తగ్గడంతో పాటు దమ్ము, దగ్గు వంటివి రిలేటెడ్‌గా బ్రాంకోడేట్‌లెస్‌లు మాత్రమే వినియోగించాల్సి ఉంది. సాధారణంగా ఈ విషయంలో చిన్న పిల్లల వైద్యులకు స్పష్టమైన అవగాహన ఉన్నప్పటికి పిల్లల బరువు ఆధారంగా సిరఫ్‌ల మోతాదును ఉపయోగిస్తారు. కొంత మంది తల్లిదండ్రులు పిల్లలు ఎక్కువగా దగ్గుతున్న క్రమంలో అధిక డోస్ ఇవ్వటం వల్ల సమస్యలు సైతం ఎదురవుతాయి. ఈ క్రమంలో యాంటీ బయాటిక్స్ అధికంగా వాడటం కూడా అంత మంచిది కాదు. క్రోసిన్ సిరఫ్ కూడా వైద్యులు సూచించిన మోతాదు ప్రకారమే వాడాల్సి ఉంది. కొన్ని సందర్భాల్లో సొంత నిర్ణయాలు తీసుకోవడం, ఆహార పదార్థాలకు, నీటికి సిరఫ్‌లకు ఎలాంటి సంబంధం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. 1980లోనే డైఇథైలిన్ రైగ్లైకోల్, ఇథైలిన్ రైగ్లైకోల్ కాంబినేషన్‌లో తయారుచేసే సిరఫ్‌లను నిషేదించారు. అప్పట్లో ఈ కాంబినేషన్‌తో తయారైన సిరఫ్‌లతో కోల్‌కతాలో మరణాలు సైతం సంభవించాయి. అప్పటి నుంచి దేశంలో ఆ కాంభినేషన్‌తో తయారయ్యే సిరఫ్‌లను నిషేదించిన అనంతరం ఆఫ్రికాలో వాడిన సిరఫ్‌లు ప్రస్తుతం దేశంలో ఎక్కడా వినియోగించనందున ఎలాంటి భయాందోళనలు చెందవద్దని ఫీడియాట్రిక్, నిలోఫర్ దవాఖాన ప్రొఫెసర్ డాక్టర్ ఉషారాణి సూచిస్తున్నారు. ఇదిలా ఉండగా వైద్యుడి ప్రిస్క్రిప్షన్ ఆధారంగానే 6 ఏండ్ల లోపు పిల్లలకు దగ్గు, జలుబు సందర్భంలో సిరఫ్‌లను ఎట్టి పరిస్థితులలో ఎక్కువగా వాడరాదు. ఏడాది లోపు శిశువులకు కాప్ కోల్డ్ సిరఫ్‌లను అసలే వినియోగించకూడదు. ఒకవేళ దగ్గు తగ్గకుండా ఉంటే డాక్టర్ సూచన మేరకు నాసోక్లియర్ సెలన్ నాజల్ చుక్కల మందునే వాడాలి తప్ప నిర్ణీత సమయంలోనే సరైన కొలతలు మోతాదులో బరువు ఆధారంగా వాడాల్సి ఉంటుంది. దగ్గు తీవ్రంగా ఉన్న సందర్భాల్లో తరచు నీరు త్రాగించడం, పిల్లలకు యాంటి బయోటిక్స్ ఇవ్వకుండా ఉంటే మంచిది. ఏది ఏమైనా నిరక్షరాస్యులైనా, అక్షరాస్యులైనా పిల్లల ఆరోగ్య విషయాల్లో వైద్యుడి సలహాలు, సంప్రదింపులు, సూచనల మేరకే మందులను వినియోగిస్తే వ్యాధుల బారి నుండి కాపాడుకోవటానికి ప్రాణాపాయాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఇందిరాగాంధీ 105 జయంతి



*కొత్తగూడెం టౌన్, నవంబర్ 19 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం నియోజకవర్గంలోని సూపర్‌బజార్ సెంటర్‌లో భారతదేశ మొట్టమొదటి ఏకైక మహిళా తొలి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జన్మదినం సందర్భంగా టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో ఇందిరమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. భారీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య ఎడవల్లి మాట్లాడుతూ... జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో జీతం లేకుండా ఆయన వద్ద కార్యదర్శిగా పనిచేశారని, తండ్రి మరణం తర్వాత రాజ్యసభకు ఎన్నికయ్యారని, బ్యాంకులు జాతీయం చేయడం, ఎస్సీ, ఎస్టీలకు భూమి పంపిణీ చేసిన యోధురాలు ఇందిరాగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, సకినాల వెంకటేశ్వరరావు, ఆంతోటి పాల్, త్యాగరాజన్, ఆల్బర్ట్, కాలం నాగభూషణం, కొప్పుల రమేష్, సుబ్బరెడ్డి, కొలిపాక సత్యనారాయణ, జక్కుల శ్రీనివాస్, వాలి, చంద్రకళ, చారీ, నాగేశ్వరరావు, ఫక్రుద్దీన్, భూక్యా శ్రీనివాస్, ఫైజుద్దీన్, రాంమూర్తి, రేవు దామోదర్, సద్దాం హుస్సేన్, పవన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను ఆపాలి



కొత్తగూడెం, ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను ఆపాలని, దేశ వ్యాప్తంగా బొగ్గుగనుల కాంట్రాక్టీకరణకు స్వస్తి పలకాలని, దేశంలోని పరిశ్రమల్లో పెట్టుబడుల ఉపసంహరణ, 11వ వేతన ఒప్పందం త్వరితగతిన పూర్తి చేసి అమలు చేఉయాలని బీఎంఎస్ జాతీయ కార్యదర్శి పి.మాధవ్‌నాయక్ అన్నారు. ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద జాతీయ బొగ్గు పరిశ్రమల బీఎంఎస్ ఇంచార్జి, జేబీసీసీఐ సభ్యుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి నేతృత్వంలో జరిగిన బీఎంఎస్ ధర్నాలో దేశంలోని అన్ని బొగ్గు పరిశ్రమల నుంచి సుమారు ఆరువేల మంది కార్యకర్తలు, దేశంలోని వివిధ ప్రభుత్వ రంగ సంస్థల నుంచి వేల మంది కార్యకర్తలు పాల్గొని భారీ ప్రదర్శన నిర్వహించారు. సీఎంపీఎఫ్ అమలు చేయాలని, పీఎంపీఎఫ్‌లో రూ.728 కోట్ల కుంభకోణంపై దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆ డబ్బులు తిరిగి సీఎంపీఎఫ్ ఖాతాలో జమచేయాలని కోరారు. పవర్‌కుమార్, ప్రభాకర్‌రావు, సంగం చందర్, జీవీ కృష్ణారెడ్డి, మొగిలిపాక రవి, ఊట్ల గణేష్, కే.మోహన్, ఐ.నాగేశ్వరరావు, వీఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# చెరువులలో చేప పిల్లలను వదిలిన అధికారులు



**కాటారం, నవంబర్ 19, ప్రభాతవార్త**

చేప పిల్లల పంసిణీలో భాగంగా కాటారం మండలంలోని గూడెపు చెరువు. నల్ల చెరువులు ఎంపికై 38,70,000 చేప పిల్లలను వేసినట్లు మత్స్యశాఖ అధికారులు శనివారం తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ సంతోష్, డిసిసి కార్యదర్శి, మాజీ ఎంపిటీసీ కొసరి భాస్కర్, మాజీ సర్పంచ్ మందల లక్ష్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్, వార్డు సభ్యులు రాజమౌళి, తిరుపతి, కిరణ్, లస్మయ్య, బాలరాజు, ప్రశాంత్, బానయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి



**కాటారం, నవంబర్ 19, ప్రభాతవార్త**

మండలంలోని జాదరావుపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌళిక వసతులు కల్పించాలని శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు వినతి పత్రాన్ని అందజేశారు. టాయిలెట్స్, తరగతి గదులు, ప్రహారీ గోడ, నీటి వసతి లేనందు వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోటున్నట్లు తెలిపారు. సరైన వసతులు లేకపోవడంతో పిల్లల విద్యాభ్యాసంపై ప్రభావం పడుతుందని వాపోయారు. కావున పిల్లలకు అన్ని రకాల వసతులు కల్పించాలని, లేని పక్షంలో పిల్లలను ఇతర పాఠశాలలకు పంపిస్తామని వినతి ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు.

# పిహెచ్‌సీలో మెరుగైన వైద్య సేవలందించాలి

## –కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య

**కాటారం, నవంబర్ 19, ప్రభాతవార్త**

కాటారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మౌళిక వసతులు, మెరుగైన వైద్య సేవలందించాలని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్, కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య కోరారు. ఈసందర్భంగా శనివారం కాటారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించి అభివృద్ధి పనులను పరిశీలించారు. గర్బిణీల విశ్రాంతి భవనం, డాక్టర్ భవనం, సేవలను పరిశీలించి జిల్లా ఉన్నతాధికారులతో చరవాణీలో మాట్లాడారు. ఆసుపత్రిలో మౌళిక సదుపాయాలు కల్పించాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. వారితో పాటు డా.పూనెం రామారావు, నాయకులు కడారి విక్రమ్, హట్కర్ ఉమ్‌సింగ్ తదితరులు ఉన్నారు.



## నడికూడలో సైబర్ నేరాలపై అవగాన

నడికూడ,ప్రభాతవార్త:

నడికూడ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పట్టాబి ఆద్వర్యంలో సైబర్ అవెర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా పరకాల ఎస్సై హరిక్రిష్ణ హాజరయి విద్యార్థి విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. పెరుగుతున్న అదునాతన టెక్నాలజీ ద్వారా యువత ఎలా చెడిపోతున్నారో వివరించడం జరిగింది. సైబర్ నేరాలకు ఎక్కువగా యవత గురి అవుతున్నందున మొబైల్ వాడకంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నో మోసపూరిత అప్లికేషన్‌లు ఉన్నాయని వాటిని డౌన్‌లోడ్ చేసుకోకూడదని మొబైల్‌లో తెలియని లింక్‌ను ఓపెన్ చేయకూడదని తెలియజేశారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జన్మదిన వేడుకలు

### -ఇందిరాగాంధీ ఆశయాల సాధనకే జూడో యాత్ర : మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి

భీమదేవరపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త



ముల్కనూర్‌లో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊసకోయి ప్రకాష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డిముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరా గాంధీ ఆశయాల సాధన కోసం జూడో యాత్ర రాహుల్ గాంధీ కొనసాగిస్తున్నారన్నారు. భారతదేశంలో మొట్టమొదటి సారిగా బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ఏర్పాటుచేసి బలహీన వర్గాల మహిళలు కలలు నెరవేర్చినదని కొనియాడారు. దేశం కోసం రెండు నిండు ప్రాణాలు సమర్పించడం ఇందిరాగాంధీ కుటుంబానికి గౌరవం దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఓ ద్దుల సంపత్ బీసీ సెల్ అధ్యక్షులు పొన్నాల మురళీ కిసాన్ సెల్ అధ్యక్షులు ఒల్లాల రమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంగ రామచంద్రం రామోజీ సమ్మయ్య డబ్బా శంకర్ ఆదర్ రవి జాలి ప్రమోద్ రెడ్డి మాదుగుల గోపి కొడకండ్ల సుదర్శన్ రెడ్డి తాళ్లపల్లి కిరణ్ ఇట్టవేణి నాగరాజు, గొల్లపల్లి ప్రకాష్ ధర్మేందర్ రెడ్డి రత్నాకర్ రెడ్డి, గోపాలరావు సుమన్ ప్రభాకర్ నిఖిల్ రాజకుమారయ్య గణవేణి కొమురయ్య తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముల్కనూర్ డైరీలో సహకార వారోత్సవాలు

భీమదేవరపల్లి , నవంబర్ 19, ప్రభాతవార్త

ముల్కనూర్ మహిళా డైరీలో సహకార వారోత్సవాలు ప్రారంభించారు. శనివారం మహిళా డైరీలో సహకార వారోత్సవాలు ఈ నెల 14 నుంచి 20 వరకు జరుగునని మహిళా డైరీ జనరల్ మేనేజర్ మార్పాటి భాస్కర్‌రెడ్డి తెలిపారు. డైరీ అధ్యక్షురాలు బుర్ర ధనుశ్రీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యువత మహిళలు బలహీనవర్గాలు ఆరోగ్యం అనే అంశం మీద వక్తలు మాట్లాడడం జరిగింది. ముఖ్య అతిథులు డీసీఓ నాగేశ్వర్ రావు అసిస్టెంట్ రిజిస్టర్ సంధ్యారాణి, రవీందర్ కేయూ ప్రొఫెసర్ రాజయ్య మహిళా సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## చేనులో మహిళను కాటేసిన నాగుపాము

### ప్రదమ చికిత్స అనంతరం ఎంజిఎంకు తరలింపు

వేలేర్ నవంబర్ 19 ప్రభాతవార్త:



దినసరి పనిలో బాగంగా రోజులాగే తన వ్యవసాయ బావి వద్ద పనిలో నిమగ్నమైన ఓ మహిళను నాగుపాము కాటేసిన ఘటన శనివారం మండలంలోని చల్లపల్లి గ్రామంలో చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం తన భార్య మూడికు స్వరూప(40) తో కలిసి వ్యవసాయ బావి వద్ద పని చేసుకుంటున్న క్రమంలో నాగు పాము కాటేసిందని వెంటనే అంబులెన్స్‌కు ఫోన్ చేయగా సకాలంలో స్పందించిన సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఎమెర్జెన్సీ టెక్నీషియన్ లింగమూర్తి, పైలెట్ రహీముద్దీన్ తో కలిసి ప్రధమ చికిత్స అందించిన అనంతరం వరంగల్ లోని ఎంజిఎంకు తరలించినట్లు తెలిపారు.

## బిపి,షుగర్ వ్యాదిగ్రస్తులకు ఎన్సిడీ కిట్లు పంపణీ

నడికూడ,ప్రభాతవార్త:



నడికూడ మండలం కౌకొండ గ్రామంలో బిపి,షుగర్ వ్యాదిగ్రస్తులకు ఎన్సిఓ కిట్లు ఆందజేయడం జరిగింది. ఏఎన్ఎమ్ సునిత ఆద్వర్యంలో గ్రామ సర్పంచ్ మేకల రమేష్, ఎంపిటిసి మేకల సతీష్, కార్యదర్శి విద్యాసాగర్ చేతుల మీదుగా వ్యాదిగ్రస్తులకు కిట్లు అందజేశారు. బిపి, షుగర్ నిర్ధారణ అయిన వారు ఆశ వర్కర వద్ద పేరు నమోదు చేసుకుంటే ప్రతి నెల ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని అవకాశాన్ని వినియోగించుకోవాలని గ్రామస్తులకు ఎఎన్ఎమ్ సునిత తెలిపారు.

## ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్

### దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్



వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వాణి దంపతుల పెళ్లి రోజులో భాగంగా వారు 25వ వసంతం లోకి అడుగిడుతున్న సంద ర్భంగా వారికి 22వ డివిజన్‌ఇంచార్జ్, టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మావురపు గీత విజయ్ భాస్కర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఆటో నగర్‌లోని ఆదర్శ లూయిస్ అంధుల పాఠశాలలో మావురపు గీత విజయ్‌భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి పిల్లలకు అల్పాహారం, పండ్లు, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్‌అధ్యక్షులు, టీఆర్ఎస్ ముఖ్య నాయకులు, మహిళ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు మాల ధారణ సామాగ్రి బహూకరణ

### -కార్పోరేటర్ గందె కల్పన నవీన్

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్



గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజక వర్గం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వాణి దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా శ్రీ అయ్యప్ప స్వామి దీక్ష తీసుకునే నిరుపేదలైన భక్తులకు మాలలు, మాలధారణ టికెట్టు, నూతన వస్త్రాలు, పూజా సామాగ్రిని టీఆర్ఎస్ జిల్లా నాయకులు గందె నవీన్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, డివిజన్ ముఖ్యనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## మత్యకారుల దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

నడికూడ,ప్రభాతవార్త:



నడికూడ మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆద్వర్యంలో ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం ప్రపంచ మత్యకారుల దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు పల్లెబోయిన అశోక్, ముదిరాజ్ మహాసభ హన్మకొండ జిల్లా అధ్యక్షులు బండి సారంగపాణి పాల్గొని మత్యకారుల దినోత్సవ పోస్టర్ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత మత్యకారులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగింది అలాగే తెలంగాణ ప్రభుత్వం బీసి కమిషన్ ద్వారా తక్షణమే ముదిరాజ్ సమస్యలు నెరవేర్చాలని(ఏ గ్రూప్)లో కలపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముదిరాజ్‌లకు కొన్ని చోట్ల అనేక రకాల ఇబ్బందులు జరుగుతున్నాయి. దానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని ముదిరాజ్‌లకు 3 వేల కోట్లతో కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఊర రవిందర్‌రావు, తెరాస మండల పార్టీ అధ్యక్షుడు దుర్శెట్టి చంద్రమౌళి గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితకు సంఘీభావం తెలిపిన రాజనాల

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్



ఇటీవల ఎమ్మెల్సీ కవితపై బీజేపి ఎంపీ ధర్మపురి అరవింద్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ హైదరాబాద్‌లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సంఘీభావం తెలియజేసిన టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి. అనంతరం ఖైరతాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌లతో కలిసి కేంద్ర ప్రభుత్వ ద్వంద వైఖరి, బీజేపి నాయకులు అవలంభిస్తున్న తీరుకు నిరసణగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, టీఆర్ఎస్ నాయకులు, విద్యార్థి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ సాదనే లక్ష్యంగా కృషి చేయాలి

### 600 వందల మంది విధ్యార్థులకు ఉచిత శిక్షణ ఘట్టుమల్లు ఫౌండేషన్ ఆద్వర్యంలో రెండవ విడుత శిక్షణ వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్

మామునూర్ నవంబర్19 ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉద్యోగాల పోటీ పరీక్షల కోసం వంద రోజుల శిక్షణ తీసుకున్న నిరుద్యోగ అభ్యర్థులు పోలీస్ ప్రిమినరి పరీక్షలో అర్హత పాదించడం పట్ల తెరాస జిల్లా అధ్యక్షుడు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ హర్షం వ్యక్తం చేశారు. అర్హత పొందిన అభ్యర్థులకు గట్టుబల్లు ఫౌండేషన్ ద్వార ఉచిత ధేహదారుడ శిక్షణ ఇచ్చేందుకు మామునూర్ పోలీసన ట్రైనింగ్ కళాశాల అధికారులతో మాట్లాడి శిక్షణతో పాటు అల్పాహారం అందించేందుకు చేశామన్నామని తెలిపారు. అందులో బాగంగా 600 వందల అభ్యర్ధులకు ఉచిత శిక్షణ శిభిరాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మామునూరన పిటిసి అధికారులు, ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా ఇందిరాగాంధీ 105వ జయంతి

*పర్వతగిరి, నవంబర్ 19, ప్రభాతవార్త*



పర్వతగిరి మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ 105వ జయంతి సందర్భంగా చిత్రపటానికి స్థానిక ఎంపిటిసితో కలిసి యూత్ కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్ ఈ దేశానికి ఇందిరాగాంధీ చేసిన సేవలు ఎనలేనివని, వారు తెచ్చిన ఎన్నో కార్యక్రమాలు సంస్కరణలు నవ భారత నిర్మాణంలో ముఖ్యపాత్ర పోషించాయని, బ్యాంకుల జాతీయకరణ, గరీబీ హటావో, భూ సంస్కరణలు చేపట్టి దళితులకు, గిరిజనులకు వ్యవసాయ భూముల పట్టాల పంపిణీ, పారిశ్రామికరణ దేశవ్యాప్తంగా పక్క ఇళ్ల నిర్మాణం తదిరత ఎన్నో కార్యక్రమాలను చేపట్టి పేద బడుగు బలహీణ వర్గాల అభ్యున్నతికి తోడ్పడి పారిశ్రామికీకరణతో దేశంలో పలు విప్లవాత్మక మార్పులు తీసుకొని ప్రపంచ పటంలో అగ్రగామిగా నిలపడం కోసం ఇందిరాగాంధీ ఉక్కు సంకల్పంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎంపిటిసి మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు బొట్ల మహేంద్ర, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు కొమ్ము రమేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొక్కల ప్రమోద్, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల అధ్యక్షులు ఉడుదల కృష్ణ, మూడెద్దుల తండా గ్రామ అధ్యక్షులు మూడు దేవరాజ్, యూత్ కాంగ్రెస్ నాయకులు అఖిల్, రంజిత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

*రాయపర్తి, నవంబర్ 19, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండర్ ఆర్డబ్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు మండలంలోని కొండూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామానికి చెందిన లబ్ధిదారులు వెల్పుల సులోచన, సీహెచ్ అరుణ, పోలె శోభ, మంజుల, గాదె మంగమ్మ, బత్తుల వెంగమ్మ, గాదె అనసూర్యలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకం నుండి మంజూరి అయిన 100116 ఒక లక్ష నూట పదహారు రూపాయల విలువ గల కళ్యాణలక్ష్మి చెక్కులను ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బందు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, కొలనుపల్లి పిఎసిఎస్ చైర్మన్ జక్కుల వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు నర్సింహాచార్యులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్ కర్ర సరిత రవీందర్‌రెడ్డి, ఎంపిటిసి చిర్ర ఉపేంద్ర, మండల ఎంపిటిసిల ఫోరమ్ అధ్యక్షుడు ఐత రామ్‌చందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండి ఉస్మాన్, వల్లపు వెంకటేశ్వర్లు, పిఏసిఎస్ డైరెక్టర్లు ఆవుల కేశవరెడ్డి, ఉపసర్పంచ్ కొమ్ము రాజు, ఎస్ఎంసీ చైర్మన్ కర్ర ప్రవీణ్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు దేశబోయిన ఉపేందర్, ప్రధాన కార్యదర్శి నేరేళ్ల మహేష్, పార్టీ ముఖ్య నాయకులు అబ్బోజు యాకస్వామి, నేరేళ్ల రాములు పాల్గొన్నారు.

## సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

*భూపాలపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త*

బీజేపీ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఇంటిపై టిఆర్ఎస్ నాయకులు, ఎంఎల్సి కవిత అనుచరులు చేసిన దాడిని ఖండిస్తూ శనివారం భూపాలపల్లి పట్టణంలో కేసిఆర్ దిష్టిబొమ్మను బీజేపి నాయకులు దగ్ధం చేశారు. బీజేపి రాష్ట్ర నాయకులు చందుపట్ల సత్యపాల్‌రెడ్డి, జిల్లా అద్యక్షుడు కన్నం యుగేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి, నాయకులు దొంగల రాజేందర్, రాజు నాయక్ పాల్గొన్నారు.



## రోళ్లకల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు

*పర్వతగిరి, నవంబర్ 19, ప్రభాతవార్త*



మండలంలోని రోల్లకల్ నవజీవన్ సొసైటి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపిపి కమలాపంతుల జడ్పిటిసి బానోతు సింగిలాల్ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్టేడ్ సభ్యులు సర్వర్, ఫ్యాక్స్ చైర్మన్ మనోజ్‌గౌడ్, వైస్ ఎంపిపి రాజేశ్వరరావు, రైతుబందు కోఆర్డినేటర్ చినపాక శ్రీనివాస్, నవజీవన్ సొసైటి చైర్మన్ బానోతు వెంకన్న, నారాయణపురం సర్పంచ్ రామ్మోహణ్, రోల్లకల్ సర్పంచ్ సాధ్య, నాయక్, మండల సోషల్ మీడియా కన్వీనర్ బొట్ల మధు, పార్టీ ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి వెంకటేశ్వరరావు, డైరెక్టర్ భద్రు రైతులు లునావత్ అనిల్, మూడు బాలాజీ, మూడు వెంకన్న, సీఈవో లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపిపి

*రాయపర్తి, నవంబర్ 19, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు శనివారం మండలంలోని జింకురాంతండా గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో నిర్వహించిన వానాకాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపిపి అనిమిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మ ఆట్లాడుతూ రైతు సంక్షేమమే తెలంగాణ సర్కారు ద్యేయమని అన్నారు. రైతుల అభ్యున్నతి కోసం రైతుబంధు, రైతుబీమా, కాళేశ్వరం ప్రాజెక్టు సాగు, 24గంటల కరెంటు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. సీఎం కేసిఆర్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మండల రైతుబంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు నర్సింహాచార్యులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్ గుగులోతు సుందర్‌నాయక్, మండల ఎంపిటిసిల ఫోరమ్ అధ్యక్షుడు ఐత రామ్‌చందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండి ఉస్మాన్, వల్లపు వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ గుగులోతు శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు దూమ్ సింగ్, పార్టీ ముఖ్య నాయకులు గుగులోతు రాందాన్, బానోతు పణ్య, జగన్, లకావత్ దేవ్, ఐకేపి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## టీచర్‌పై కేసు నమోదు చేయాలి

*భూపాలపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త*



మహబూబాబాద్ జిల్లాలోని ముత్యాలమ్మ గూడెం బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులపై తప్పతాగి తీవ్రంగా కొట్టిన టీచర్‌పై కేసు నమోదు చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గుగులోత్ సంతోష్‌నాయక్ డిమాండ్ చేశారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న బానోతు ప్రవళికతో పాటు ఇద్దరు విద్యార్థినులపై తెలుగు పండిట్ సూరిబాబు అనే టీచర్ తప్పతాగి తీవ్రంగా కొట్టడం జరిగిందని అన్నారు. ఈ సంఘటన జరిగి రెండు రోజులు గడుస్తున్నా వార్డెన్, హెడ్మాస్టర్, ఐటిడిఏ అధికారులు పట్టించుకోలేదని ఆరోపించారు. ఈ విషయం పొక్కితే టీసీ పంపిస్తామని విద్యార్థినులను బయభ్రాంతులకు గురి చేయగా విద్యార్థినులు దొంగచాటుగా తల్లిదండ్రులకు ఫోన్ చేసి చెప్పగా వారు పాఠశాలకు వచ్చి ఏరియా ఆసుపత్రికి తీసుకుపోగా పరిశీలించిన డాక్టర్లు పరిస్థితి విషమించిందని చెప్పటంతో ఓ ప్రవేట్ ఆసుపత్రికి తీసుకపోవటం జరిగిందని అన్నారు. గతంలో ఎన్నో సార్లు తాగి వచ్చిన టీచర్ విషయంలో అధికారులు పట్టించు కోలేదని, ఈ సంఘటన విషయంలో ఉన్నతాధికారులు స్పందించి సదరు టీచర్‌పై కేసు నమోదు చేయాలని సంతోష్ నాయక్ డిమాండ్ చేశారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న పాలకులు

*భూపాలపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం కార్మికులు సాధించుకున్న హక్కులను కాలరాస్తుందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు, ఉపాద్యక్షుడు యర్రగాని కృష్ణయ్య ఆరోపించారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం బ్రాంచీ 6వ మహాసభ పట్టణంలోని సుభాస్‌కాలనీ కమ్యూనిటి హాల్‌లో శనివారం బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య అద్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు అనుగుణంగా మార్చి ద్రోహం చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, పెండింగ్‌లో ఉన్న కనీస వేతనాల జీవో అమలు చేయాలని, విడుదల చేసిన జీవోలను అమలు చేయాలని కోరారు. సెప్టెంబర్ నెలలో నిరవధిక సమ్మె సమయంలో చేసుకున్న ఒప్పందను తక్షణ అమలుకు చర్యలు తీసుకోవాలని కోరారు. లేని ఎడల భవిష్యత్‌లో పెద్ద ఎత్తున పోరాటాల కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఈనెల 26,27 తేదీల్లో శ్రీరాంపూర్‌లో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బందు సాయిలు, కంపేటి రాజయ్య, దోర్నాల సారయ్య, మదునమ్మ, లక్ష్మి, రమ, సుధాకర్, సంతోష్‌రెడ్డి, సంపత్, స్వామి తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

*పర్వతగిరి, నవంబర్ 19, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని విస్డమ్ పాఠశాలలో శనివారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. అనంతరం జరిగిన బహుమతి ప్రధానోపాత్సవ కార్యక్రమంలో ఒక్క రోజు ఒక్క ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వారి అనుభవాలను విద్యార్థులు, ఉపాధ్యాయులతో పంచుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ దేవేందర్ విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసిన అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ గురించి వివరించి, దాని వల్ల విద్యార్థులు ఏవిధంగా భవిష్యత్‌లో ముందుకు వెళ్లగలరో వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీనివాస్, సుధాకర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారుల సంరక్షణ ధ్యేయంగా ఊయల కార్యక్రమం

**- ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

వదిలివేయబడిన చిన్నారుల సంరక్షణ, రక్షణకై ఊయల అనే వినూతన్న కార్యక్రమానికి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టినట్లు ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు శనివారం మొదటి ఊయలను ప్రభుత్వ ప్రసూతి దవఖాన (మిషన్ హాస్పిటల్)లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అనేక అవాంఛనీయ సంఘటనలు దైనందిన జీవితంలో చూస్తున్నాం... నేటి ఈ ఆధునిక యుగంలో చిన్న పిల్లలను చెత్తకుప్పల్లో, మురికి కాలువల్లో పడేయడం అత్యంత బాధాకరమైన విషయాన్ని అల్లాంటి పరిస్థితులను రూపుమాపాలనే మహోన్నత ఉద్దేశంతో ఈ ఊయల కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఎవరైనా పిల్లలు అనవసరం అనుకునే పరిస్థితుల్లో ఉన్న వాళ్లు దయచేసి ఈ ఊయల కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని... అలాగే 1098 అనే చైల్డ్‌లైన్ హెల్ప్‌లైన్ నెంబర్‌ను సంప్రదించవచ్చని అన్నారు. త్వరలోనే మరో రెండు ఊయలను కాజీపేట్, హనుమకొండ ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నామన్నారు. 2007లో వరంగల్ దత్తత విభాగం ఆధ్వర్యంలో ప్రారంభమైన దత్తత కార్యక్రమం ద్వారా 179 మంది చిన్నారుల దత్తతను అధికారికంగా పూర్తి చేసి అనేక మందికి తల్లులకు మాతృత్వ స్పర్శను ఈ కార్యక్రమం ద్వారా కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాయల సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, మాజీ కూడా చైర్మన్ యాదవరెడ్డి, సిడబ్ల్యూసీ చైర్‌పర్సన్, ఐసిడిఎస్ పిడి శారద, దవఖాన సూపరిండెంట్ విజయలక్ష్మి, కార్పొరేటర్లు బైరి లక్ష్మి, ఏనుగుల మానస-రాంప్రసాద్, ఎన్జీజవో బాధ్యులు అనితరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సహకార సంఘాలతో అభివృద్ధి: చీఫ్‌విప్

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

సహకార సంఘాలు పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థిక ఎదుగుదలకు ఎంతగానో తోపడ్పడుతాయని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. అఖిల భారత సహకార వారోత్సవాలను పురస్కరించుకొని కల్పలత సూపర్‌బజార్ ఆధ్వర్యంలో సహకార సంస్థల ఆవశ్యతక అనే అంశంపై పలు సహకార సంస్థలతో నిర్వహించిన సమావేశంలో చీఫ్ విప్ పాల్గొని ప్రసంగించారు. సహకార సంఘానికి ఒక స్పూర్తిదాయకమైన ఉదాహరణను వివరించారు. బంగ్లాదేశ్ దేశంలో ఒక ప్రొఫేసర్ కూరగాయాలు కొనడానికి ప్రతి రోజు ఒక కూరగాయల మార్కెట్ అక్కడ ఒక పరిస్థితిని గమనించారు. అదేంటంటే కూరగాయలు అమ్మే కార్మికులు ఒక వడ్డీ వ్యాపారి వద్ద ఎక్కువ వడ్డీకి డబ్బులు తీసుకొని ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్న స్థితిని గమనించి తానే వారికి డబ్బులు ఇవ్వడానికి సిద్దపడి అట్టి విషయాన్ని కార్మికులకు చెప్పారు. కానీ అందుకు ఆయన ఒక షరతు విధిస్తారు. అదేంటంటే వారందరు ఐక్యమత్యంగా ఉండి ఎవ్వరి దగ్గర అధిక వడ్డీకి తీసుకోకుండా ఒక యూనిట్‌గా ఉంటే అప్పుగా డబ్బులు ఇస్తానని చెప్పి వారిలో ఒక సహకార స్పూర్తిని రగిలించి గొప్ప శక్తిగా తయారయిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నగరంలో సహకార శాఖలో నమోదు కాని సంఘాలు కచ్చితంగా నమోదు చేసుకోవాలని పలు సంఘాలకు ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో కల్పలత సూపర్ బజార్ చైర్మన్ వర్దమాన్ జనార్దన్, మేనేజింగ్ డైరెక్టర్ జగన్మోహన్‌రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, మాజీ కూడా చైర్మన్ యాదవరెడ్డి, సూపర్ బజార్ వైస్ చైర్మన్ ఎండిషఫీ, కార్పొరేటర్లు దేవరకొండ సురేందర్, విజయలక్ష్మి, ఎనుగుల మానస రాంప్రసాద్, డైరెక్టర్లు ప్రభాకర్‌రెడ్డి, స్వర ్ణలత, స్నేహలత, ఉద్యోగ సంఘాల నాయకులు అసిస్టెంట్ ప్రొఫేసర్ డా.పుల్ల శ్రీనివాస్, పలు సంఘకార సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

మున్సిపాలిటీ కార్మికుల పర్మినెంట్ ఉద్యోగ భద్రత, దళిత బంధు, డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, ఆంధ్రప్రదేశ్ ఇస్తున్నట్లుగానే వేతనం రూ.21వేల పెంపుకై పోరాడాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగుల భాస్కర్ అన్నారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు నాలుగవ మహాసభ హనుమకొండలోని అమృత గార్డెన్ కందుకూరి లాలునగర్‌లో రెండవ రోజు ప్రారంభమైంది. ఈ సభకు ముఖ్య అతిథిగా సిఐటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగుల పాలడుగుల భాస్కర్, ఆంధ్రప్రదేష్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ఉమామహేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. రాస్ట్రంలో 2వ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్లు (హైదరాబాద్, వరంగల్) 11 మున్సిపల్ కార్పొరేషన్లు 128 మున్సిపాల్టీలలో 64 వేల మంది కార్మికులు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎన్ఎంఆర్, ఫిక్స్డ్ పే, డైలీవేజ్, తదితర పద్ధతుల్లో పారిశుద్ధ్యం, పార్కులు ఇంజనీరింగ్ వాటర్ వర్క్ ్స, స్ట్రీట్ లైటింగ్ విభాగాల్లో పారిశుఎద్ద్య కార్మికులు, డ్రైవర్లు, జవాన్లు, ఎలక్ట్రీషియన్లు పంపు ఆపరేటర్లు, శానిటరీ జవాన్లు, ఎఫ్ఎస్ఎలుగా పనిచేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే కాంట్రాక్టు వ్యవస్థ రద్దవుతుందని కాంట్రాక్టు పద్దతుల్లో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులు పర్మినెంట్ అవుతారని, ఆ లోపు వేతనాలు పెంచుతారని ఎన్నో ఆశలతో ఎదురు చూస్తున్న కార్మికులకు నిరాశే ఎదురవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యవర్శులు టి.ఉప్పలయ్య, రాగుల రమేష , మున్సిపల్ యూనియన్ రాష్ట్ర నాయకులు పాలడుగుల సుధాకర్, విష్ణు, పండు, మహేష , కిషన్, ఆర్.వాణి, రజిత, కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్, సిఐటియు జిల్లా నాయకులు వేల్పుల సారంగపాణి, మెట్టు రవి, సంపత్ పాల్గొన్నారు.




# సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తెరాసలో చేరిక

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో దేశంలోనే ఆదర్శవంతమైన రాష్ట్రంగా అభివృద్ధి చెందిందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. టిఆర్ఎస్ పార్టీకి ఆకర్షితులై నియోజకవర్గంలోని 52వ డివిజన్‌కు చెందిన విద్యార్థులు, యువత, మహిళలు 150 మంది డివిజన్ అధ్యక్షులు కొలుగునూరి సుగుణాకర్‌రెడ్డి, డివిజన్ ఇంచార్జి బొల్లికొండ వీరేందర్ల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్ సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలోకి వస్తున్న యువత, విద్యార్థులు, మహిళలను చీఫ్‌విప్ కండువా కప్పి సారంగా పార్టీలోకి ఆహ్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ అంటే తెలంగాణ రక్షణ సమితిగా 14 ఏండ్లు ఉద్యమాన్ని నడిపి రాష్ట్రాన్ని సాధించి సాధించుకున్న 8 గేండ్ల రాష్ట్రాన్ని అనేక సంక్షోభాలను అధిగమించి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ సబ్బండ వర్గాల సంక్షేమ రాష్ట్రంగా పేరుగాంచింది. అంతేకాకుండా గత మూడు దశలుగా మీరందరు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించి కడుపులో పెట్టుకొని కాపాడుకున్నారు. మీ రుణం ఏమిచ్చిన తీర్చుకోలేనిదన్నారు. రాభోయే కాలంలో మన ఇంటి పార్టీకి మన నాయకుడు కేసిఆర్‌కు, మీ బిడ్డ వినయ్‌భాస్కర్‌కు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజిజ్‌ఖాన్, మాజీ కార్పొరేటర్ మేకల బాబురావు, డివిజన్ యూత్ అధ్యక్షులు పవన్, మైనార్టీ నాయకులు ఖాజా, రాజేష్, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.






# తూటాలను సైతం ఎదుర్కొన్న కార్యకర్తలు ఉన్నపార్టీ మాది

**-చందుపట్ల కీర్తిరెడ్డి**

*శాయంపేట, నవంబరు19 ప్రభాతవార్త :*

బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటిమీద టీఆర్ఎస్ కిరాయి గుండాలు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ శాయంపేట మండలకేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.



ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి , భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి చందుపట్ల కీర్తిరెడ్డి మాట్లాడుతూ బీజేపీ పార్టీ పార్లమెంట్ సభుయలు ధర్మపురి అరవింద్ ప్రజాస్వామ్య బద్దంగా ప్రతిపక్షంలో ఉన్నటువంటి ప్రధానమైన అధికార పార్టీలోజరుగుతున్న అవినీతి అక్రమాలను నిలదీసి ప్రశ్నించిన కారణంగా వారిదగ్గర సమాధానం లేక చెప్పే దమ్ము ధైర్యం లేక కల్వకుంట్ల కవిత టీఆర్ఎస్ గుండాలు ఉద్దేశ పూర్వకంగా ఎంపీ అరవింద్ ఇంటిపై చేసిన దాడని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అరవింద్ ఇంట్లో లేని సమయంలో వృద్దులైన వారి తల్లిదంద్రులను, ఇంట్లో ఉన్న చిన్నపిల్లలను ఆడవారిని భయానక వాతావరణం సృష్టించి భయాందోళనలకు గురిచేసి రాక్షసానందం పొందుతున్నారని విమర్శించారు. ఎమ్మెల్సీ కవితను లిక్కర్ డ్రగ్స్‌కేసు విషయమై ప్రజలను దారి మళ్లించేందుకు తెరాస పార్టీ చేస్తున్న ఇలాంటి అఘాయిత్యాలను ప్రజలను గమనిస్తున్నారని అన్నారు. అరవింద్ నివాసంపై చేసిన దాడికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని పార్టీతరుపున డిమాండ్‌చేశారు. లేనిచో టీఆంఎస్‌పార్టీ ముమ్ముందు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో జిల్లానాయకులు, మండల నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**- పలుకుటుంబాలకు పరామర్శ..:**

మండలకేంద్రంలో అనారోగ్యంతో మృతిచెందిన దైనంపల్లి చిరంజీవి, దైనంపల్లి రమాదేవి, కొత్తపల్లి సమ్మయ్య కుటుంబాలను కీర్తిరెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఆమెవెంట నాయకులు రయారకుల మొగిలి, రమేష్, రామకృష్ణ, రాకేష్‌రెడ్డి, విజయ,ఉప్పురాజు, సత్యనారాయణ, భాస్కర్‌రెడ్డి, చంద్రమౌళి, విద్యాసాగర్, పాల్గొన్నారు.

# ఆందోళనలకు సిద్ధమవుతున్న ఉద్యోగ సంఘాలు

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు19 ప్రభాతవార్త :*

కేయూలో పనిచేస్తున్న బోధనేతర ఉద్యోగులు సమస్యలు పరిషానకరం కాకపోవడంతో ఉద్యోగులు ఆందోళన బాట పట్టనున్నారు. శనివారం వర్శిటీ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావుకు అపరిష్కృత సమస్యలను పొందుపరిచిన వినతిపత్రాన్ని మరోసారి ఎన్జీవో సంఘ నాయకులు అందించారు. ఈసందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ గత ఆరు మాసాల నుంచి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్, ఉపకులపతికి పలుమార్లు వినతిపత్రం ఇచ్చినా నేటికి పరిష్కారం కాలేదని, తప్పని సరి పరిస్థితులలో ఆందోళనకు వెళ్లవలసి వస్తుందన్నారు. సమస్యల పరిష్కారానికి ఈనెల 19వరకు గడువు విధించగా ఇప్పుడున్న పరిస్థితులలో నిరసనలకు, ఆందోళనలకు వెళ్లడం సరైందికాదని, త్వరలో పద్ధతి ప్రకారం సమస్యలు పరిష్కరిస్తానని విశ్వవిద్యాలయ అధికారులు లిఖితపూర్వకంగా పంపిన తీరును ఖండ ిస్తున్నా మన్నారు. ఆందోళన నిరసన కార్య క్రమాలకు విశ్వవిద్యాలయ అది .కారులు బాధ్యత వహి ంచాల్సి ఉంటుందన్నారు. కార్య క్రమంలో లకావత్ యాదగిరి, వల్లాల తిరుపతిగౌడ్, మహ్మద్ యూనస్, ఎతిరాజుల సతీ ష్‌బాబు, ఆర్.అరుణకుమారి, తోట ప్రభాకర్, జి.నిరంజన్ పాల్గొన్నారు.






# ఘనంగా దేశ తొలి మహిళ ప్రధాని ఇందిరమ్మ జయంతి వేడుకలు

నర్సంపేట, నవంబర్ 19, ప్రభాతవార్త

శనివారం ఇందిరమ్మ జయ ంతి సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నేత నర్సంపేట మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి నాయకత్వంలో నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ అధ్యక్షతన ఇందిర గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ఇందిరగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈసందర్భంగా బత్తిని రాజేందర్ మాట్లాడుతూ గరీబు హఠావో దేశ్ బచావో అని దేశంలో పేదరిక నిర్మూలనను కృషి చేసిన మాజీ ప్రధాని ఇందిరగాంధీ భరత దేశ మొట్టమొదటి మహిళా ప్రధాని ఉక్కు మహిళా దేశం కోసం ప్రాణం ఇచ్చిన వీరవనిత ప్రజల కోసం పుట్టిన దేవత మహిళలకి ఆదర్శంగా పుట్టిన స్వర్గీయ ఇందిరగాంధీ 105వ జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్, మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీను, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, కౌన్సిలర్ వినోద సాంబయ్య, కౌన్సిలర్ ఓర్సు అంజలి, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, మాజీ వార్డ్ మెంబర్ పుల్లూరి రవి, గాజుల రమేష్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో....**

భారత తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు మండలంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షుడు రమేష్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి సదయ్య, కిసాన్‌సెల్, మైనార్టీ సెల్ అధ్యక్షులు సంపత్‌రెడ్డి, అమిరోద్దీన్, అమీనాబాద్ సర్పంచ్ సిద్దెన రమేష్, ఇంద్రసేనారెడ్డి, వపర్తి చేరాలు, లక్క రాజు తదితరులు పాల్గొన్నారు.





## సోలార్ స్టడీ ల్యాంప్స్‌ను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నర్సంపేట, నవంబర్ 19, ప్రభాతవార్త

జిల్లా ప్రజపరిషత్ సెకండరీ బాలికల పాఠశాలలో విద్యార్థినిలకు సోలార్ స్టడీ ల్యాంప్స్‌ను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పంపిణీ చేశారు.ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న 6500 మంది



విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా సోలార్ ల్యాంప్‌లను పంపిణీ చేశారు.ఎమ్మెల్యే తన సొంత ఖర్చులతో రూ.5లక్షలు వెచ్చించి నర్సంపేట నియోజకవర్గంలో చదువుతున్న అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఈ సోలార్ స్టడీ ల్యాంప్స్‌ను పంపిణీ చేశారు.కరెంట్ సమస్య లేకుండా విద్యార్థులకు కంటి సమస్యలు రాకుండా సులువుగా చదువుకోవడానికి ఈ సోలార్ ల్యాంప్స్ ఎంతగానో దోహదపడుతాయి.అదేవిధంగా విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు తమ తమ పిల్లల యొక్క భవిష్యత్తు పట్ల ఎప్పటికప్పుడు బాధ్యత కలిగి ఉండాలి.రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యార్థుల కోసం మన ఊరు- మన బడి కార్యక్రమాన్ని తీసుకొచ్చి అన్ని పాఠశాలలను అన్ని రకాల సదుపాయాలను మెరుగుపరచడం జరిగింది.విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో సమన్వయంతో ఉంటూ వారి యొక్క బంగారు భవిష్యత్తుకు తోడ్పడాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వరంగల్ డీఈఓ, ఎంఈఓ, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యంగా నిలిచి సమస్యల సాధనకై ఉద్యమించాలి

చెన్నారావుపేట, నవంబర్ 19, ప్రభాతవార్త

గ్రామపంచాయతీ కార్మికులంతా ఎల్లప్పుడు ఐక్యంగా నిలిచి సమస్యల సాధనకై ఉద్యమించాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు హన్మకొండ శ్రీధర్ అన్నారు. ఆ యూనియన్ రాష్ట్ర మహాసభలు నాగర్‌కర్నూల్ జిల్లాలో ఈ నెల 26, 27వ తేదిల్లో జరుగనున్నాయన్నారు. ఈ మేరకు చెన్నారావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం పోస్టర్ ఆవిష్కరణ చేపట్టారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా నాయకుడు మాట్లాడుతూ యూనియన్ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు అలుపెరగని పోరాటాలు చేశామన్నారు. ఇందులో భాగంగానే గ్రామపంచాయతీ కార్మికులకు తాము అండదండగా ఉంటామన్నారు. పంచాయతీ ఉద్యోగ, కార్మికులను మల్టీపర్పస్ విధానంతో పనిభారం పెంచి మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారు. ఉద్యోగ భద్రత కల్పించకుండా శ్రమదోపిడికి గురి చేస్తున్నారు. అర్హులైన వారికి పదోన్నతులు కల్పించి, భీమా సౌకర్యం కల్పించాలన్నారు. కాగా ఇందు కోసం చేపట్టే మహాసభలకు తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షులు కంచ దూడయ్య, మండల నాయకులు అబ్బదాసి అశోక్, బోడ సంపత్, వినయ్, కందూరు వెంకటరెడ్డి, మంద సాంబయ్య, వెంకన్న, వాగ్య తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్సీ కవిత,టీఆర్ఎస్ పార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బీజేపి

నర్సంపేట, నవంబర్ 19 ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు బాల్నే జగన్ ఆధ్వర్యంలో శుక్రవార ం జరిగిన నిజామాబాద్ ఎంపీ అరవింద్ ఇంటిపై టీఆర్ఎస్ గు ండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ నర్సంపేట అమరవీరులు స్తూపం దగ్గర ఎమ్మెల్సీ కవిత టీఆర్ఎస్ పార్టీకి చెందిన దిష్టిబొమ్మను దగ్ధం చేసిన నర్సంపేట బిజెపి నాయకులు,బాల్నే జగన్ మాట్లాడుతూ తూటాలకు సైతం ఎదుర్కొని కార్యకర్తలు ఉన్న పార్టీ మాది అని భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఇంటిమీద టీఆర్ఎస్ గుండాల దాడి చేయడానికి తీవ్రంగా ఖండించిన బిజెపి నర్సంపేట టౌన్ కమిటీ రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారం అమరవీరుల స్తూపం దగ్గర ఎమ్మెల్సీ కవిత దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిజెపి నాయకులు మా భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ప్రజాస్వామ్య బద్ధంగా ప్రతిపక్షంలో ఉన్నటువంటి ప్రధానమైన అధికార పార్టీలో జరుగుతున్న అవినీతి అక్రమాలను నిలదీసి ప్రశ్నించిన కారణంగా వారు అడిగిన ప్రశ్నలకు వారి దగ్గర సమాధానం లేక చెప్పే ధైర్యం లేక కల్వకుంట్ల కవిత టీఆర్ఎస్ పార్టీ గుండాలు ఉద్దేశపూర్వకంగా ఎంపీ అరవింద్ ఇంటిపై దాడి మేము తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారావులు, జనరల్ సెక్రటరీ కొంపెల్లి రాజు, మాజీ సర్పంచ్ చిలువేరు రజిని రమేష్,పంజాల రాము,రామాంజనేయులు, శీలం సత్యనారాయణ గౌడ్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## దుగ్గొండిలో స్వచ్ఛతాదివాస్ వేడుకలు

దుగ్గొండి, నవంబర్ 19, ప్రభాతవార్త

మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు స్వచ్ఛతా దివాస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులచు వరంగల్ ,నర్సంపేట, గిర్నిబావి ప్రధాన రహదారిగుండా ర్యాలీ నిర్వహించి మానవహారం చేశారు. విద్యార్థులు ప్రజా ప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి కాట్ల కోమల భద్ర య్య, ఎంపిడివో కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఇంటింటికి మరుగుదొడ్డు ఎంతో ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరు బహిరంగ మలమూత్ర విసర్జన అరికట్టి స్వచ్ఛత వైపు అడుగులు వేయాలన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతపై జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దేవేందర్, ఎంపివో శ్రీధర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి వైనాల రాజు, ఉపాధ్యాయులు ప్రభాకర్, రాజు, సుకుమార్, సోమారాణి, రమేష్‌లు పాల్గొన్నారు.

**తిమ్మంపేటలో...**

మండలంలోని తిమ్మంపేట గ్రామంలో స్వచ్ఛతా దివాస్ సందర్భంగా గ్రామ పురవీదుల గుండా ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోడెం విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి మరుగుదొడ్డు ఎంతో ముఖ్యమన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జన చేస్తే పిల్లలు అనారోగ్య భారిన పడుతారన్నారు. దీనిని అరికట్టి స్వచ్ఛత వైపు అడుగులు వేయాలన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పెండాల స్వామి, ఎంపిటిసి మాలోతు చంద్రునాయక్, పంచాయతీ కార్యదర్శి రమేష్, వార్డు మెంబర్ కొలిపాక చైతన్య, మొగిళి, గిన్నె నర్సింహస్వామి, సీఏలు రడం కవిత, సంకటి రజిత, ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నెక్కొండ, నవంబర్ 19, ప్రభాతవార్త

మండలంలోని దీక్షకుంట్ల ఎంపిటిసి లింగాల అజయ్ తల్లి లింగాల రేణుక మృతి చెందడంతో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతురాలి కుటుంబాన్ని సందర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట ఎంపిపి రమేష్, జడ్పిటిసి సరోజన హరికిషన్, ఫ్యాక్స్ చైర్మన్ మారం రాము, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్‌యాదవ్, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, సంగని సూరయ్య, చల్ల చెన్నకేశవరెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ బాధ్యులు, కార్యకర్తలు ఉన్నారు.



# వైభవంగా వ్రతం .... మహాఅన్నదానం

**-కాటాపురం రామాలయంలో మహావ్రతం పూజలు**

**-భక్తిశ్రద్ధలతో దీపదూపనైవేద్యమొక్కులు**

**-వేదపండితుల మంత్రోచ్చరణతో దీపోత్సవం**

**-మహాఅన్నదానానికి కిటకిటలాడిన భక్తులు**

**-మామిడోజు మల్లికార్జునాచారి కుటుంబసమేతంగా పూజలు**

**-అన్నదానం పూజా కార్యక్రమానికి సేవలందించిన గ్రామస్తులు,**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

మారుమూల గ్రామాలలో దైవభక్తి ప్రజల్లో పెరుగుతుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి జరిగిన కార్తీకమాసం పూజలు ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ పూజాకార్యక్రమం ఎంతో విశేషంగా ఉందన్నారు. మండలంలోని కాటాపురం రామాలయంలో శనివారం సత్యనారాయణవ్రతం పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. రామాలయం నిర్మించినప్పటికి నుండి ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించడం ఇదే మొదటిసారిగా ఉంది. మామిడోజు మల్లికార్జునాచారి కుటుంబసమేతంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున పూజా కార్యక్రమం జరిగింది. అందరికి అబ్బురపరిచే విధంగా నిర్వహించారు. కాటాపురం, బెస్తగుంపు, గౌరకాలనీ, ఎస్సీ కాలనీ, ఐలాపురం, పెరకవాడ, ఏరియాల నుండి మహిళలు భారీగానే మంగళహారతులతో కలిసి వచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మొక్కులు సమర్పించిన తరువాత కొబ్బరికాయలు కొట్టి సీతారాముల స్వాముల వారికి అర్చన చేయించారు. మల్లికార్జునచారి కుటుంబంతో పూజారులు దీపోత్సవం నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు మంగళహారుతులు సమర్పించారు. సాయంత్రం 4 గంటల దాకా పూజతో తీర్థప్రసాదాలు సమర్పించి దూపదీప నైవేధ్యం సమర్పించుకున్నారు. భారీ ఎత్తున జరిగిన పూజాకార్యక్రమం భక్తిశ్రద్ధలతో అలరించసాగింది. ఈ పూజా కార్యక్రమానికి మహా అన్నదానం నిర్వహించారు. గ్రామస్తులు, యువకులు ఈ అన్నదాన కార్యక్రమానికి సేవలందించారు. కాటాపురం పరిధిలోని మహిళలు, పెద్దలు, యువకులు, ప్రజాప్రతినిదులు, పిల్లలు, విద్యార్థులు, వ్యాపారస్తులు వందలాదిగా తరలివచ్చారు. ఇలాంటి మహాఅన్నదానానికి భక్తులు కిటకిటలాడటం ఎంతో విశేషంగా ఉంది. ఈ కార్యక్రమంలో పెద్దలు, అల్లాడి సత్యం, తోట నర్సయ్య, పిలకమర్రి రవి, తోట క్రిష్ణ, పల్నాటి సర్వయ్య, మేడిశెట్టి పురుషోత్తం, బేసోజు కోటయ్య, అల్లె వెంకటేశ్వర్లు, ముఖ్యులు జిడ్డి మోహన్‌రావు, కుర్సం పురుషోత్తం, దానుక నర్సింహారావు, సయ్యద్ హుస్సేన్, కాయితి బ్రహ్మాచారి, మేడిశెట్టి మల్లయ్య, దిడ్డి మల్లయ్య, పల్నాటి ముఖుందం, ఓటం స్వామి, మేడిశెట్టి మోహన్‌రావు, గ్రామంలోని యూత్ కమిటీ సభ్యులు దిద్ది రంజిత్‌కుమార్, తిరువాయిమూడి సతీష్‌కుమార్, పల్నాడి రాకేష్, ముంజ ప్రదీప్‌కుమార్, తోట రఘు, మద్దూరి శేఖర్, మద్దూరి రాజు, దిద్దిరాంబాబు, అచ్చా రాకేష్, గడ్డం కిరణ్‌కుమార్, పల్నాటి వెంకన్న, పల్నాటి మహేష్, గ్రామస్తులు గండు సదయ్య, గండు భిక్షపతి, తనిక సుధాకర్, మహిళా భక్తులు మేడిశెట్టి, పుష్ప, మేడిశెట్టి జయమ్మ, మేడిశెట్టి పద్మ, మేడిశెట్టి లక్ష్మి, మేడిశెట్టి పుల్లమ్మ, దిద్ది మాధవి, తిరువాయిమూడి శేషమ్మ, పాలకుర్తి మణెమ్మ, మంచాల సుశీల, గడ్డం భారతమ్మ, అల్లె శిరీష, దిద్ది దామోదర, అల్లె నర్సమ్మ, మేడిశెట్టి లాలక్క, పల్నాటి పుష్ప, దిద్ది సంతెమ్మ, దిద్ది జయమ్మ, మేడిశెట్టి పద్మ, పల్నాటి భారతమ్మ, తదితరులు పాల్గొన్నారు.





## ములుగులో జాతీయ బాలల దినోత్సవం

*ములుగు టౌన్, నవంబర్ 19, ప్రభాతవార్త*

జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రేమలత అధ్యక్షతన నిర్వహించగా జాతీయ బాలల వారోత్సవాలలో భాగంగా బీఆర్పీ స్వాతి, చైల్డ్‌లైన్ రాంబాబు, డీసీపీయూ స్వర్ణలతలు మాట్లాడుతూ ఇబ్బందులు పడుతున్న పిల్లలు చైల్డ్‌లైన్ 1098 టోల్ ఫ్రీకి కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.



## అయ్యప్ప భక్తులకు మహా అన్నదానం

*జనగామ కల్చరల్, నవంబరు19 ప్రభాతవార్త :*

ఎర్రబెల్లి యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు సురుగు సుధాకర్ గౌడ్ కుమారుడు శివమని ఆధ్వర్యంలో జనగామ మహంకాళి ఆలయంలో శనివారం అయ్యప్ప భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజన్న యువసేన నాయకులు అజ్జు, కౌన్సిలర్ దయాకర్, మల్లిగారి రాజు ముఖ్య అతిథిగా పాల్గొని అయ్యప్ప స్వాములకు భిక్షను ప్రారంభించరాఉ. కార్యక్రమంలో ఆలేటి నరేందర్, నీరజా, కొత్తపల్లి సమ్మయ్య, బండపల్లి సోమేశ్వర్, చందు, శ్రీనివాసచారితోపాటు 150మంది అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## పంట మార్పిడి విధానాన్ని అవలంభించాలి

*గార్ల, నవంబర్19 ప్రభాతవార్త:*

ప్రతియేటా ఒకేపంటను సాగుచేయకుండా పంటల మార్పిడి ద్వారా నేల నుండి వ్యాప్తి చెందే ఎండతెగులు, వేరుతెగులు, కాండంకుళ్ళును కొతమేరకు అరికట్టవచ్చని రైతులు పంటల మార్పిడి విధానాన్ని అవలంభించి తెగులు నివారించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు సూచించారు. శనివారం మండల పరిధి మూడుతండా గ్రామంలో వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో క్షేత్రస్థాయిలో మిర్చి, వరి పంటల క్షేత్రప్రదర్శన నిర్వహించి పచ్చరొట్ట ఎరువుల వాడకం, నేరుగా విత్తేవరిసాగు, పాస్ఫోబ్యాక్టీరియా వినియోగించి రైతులకు సూచనలు చేస్తు అవగాహన కల్పించారు. తెగులు నివారణకు వేసవిలో లోతుదుక్కులు దున్ని పచ్చరొట్ట విత్తనాలు సాగుచేసుకోవాలని, పూతసమయంలో దుక్కిలో 150కిలోల సూపర్‌పాస్ఫెట్ భూమిలో వేసకోవాలని, ఆఖరిదుక్కిలో 20కెజీల జింకు సల్ఫేట్, 200కెజీల వేపపిండి, 2కెజీల పాస్ఫోబ్యాక్టీరియా తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. చేనుచుట్టు 3వరుసలో జొన్నపంటను విత్తుకోవడంతో రసంపీల్చే పురుగులు పేనుబంక, తామరపురుగు, తెల్లదోమల ఉధృతిని అరికట్టుకోవచ్చని సూచించారు. జిగురుపూసిన పసుపురంగు, నీలిరంగు తెలుపుఅట్టలను విధిగా అమర్చుకోవాలని, యాజమాన్య పద్ధతులను వ్యవసాయ అధికారుల, శాస్త్రవేత్తల సలహా, సూచనల మేరకు పాటించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల విస్థరణ అధికారి నాగరాజు, రైతులు, తదితరులున్నారు.






## దౌర్జన్యాలకు పాల్పడితే ఊరుకోం

**బిజేపీ వెంకటాపూర్ మండల అధ్యక్షుడు భూక్య జవహర్‌లాల్**

**తాళ్లపాడు సెంటర్లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం**

*ములుగు టౌన్, నవంబర్ 19, ప్రభాతవార్త*

టీఆర్ఎస్ గుండాలు దౌర్జన్యాలకు పాల్పడితే ఊరుకునేది లేదని బిజేపీ వెంకటాపూర్ మండల అధ్యక్షుడు భూక్య జవహర్‌లాల్ అన్నారు. శనివారం



మండల కేంద్రంలోని తాళ్లపాడు సెంటర్లో ఎంపీ అరవింద్ ఇంటిపై దాడికి నిరసనగా రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జవహర్‌లాల్ మాట్లాడుతూ కేసీఆర్ నియంతృత్వ పాలనలో రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా మారి ఆగమయ్యిందని అన్నారు. ప్రజల్లో టీఆర్ఎస్ పాలన పట్ల ఆగ్రహం వ్యక్తం అవుతుండటంతో ప్రతిపక్ష నాయకులపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. లిక్కర్ స్కాంలో అడ్డంగా దొరికిన టీఆర్ఎస్ పార్టీ గురించి దేశ వ్యాప్తంగా తెలిసి పోయిందన్న భయంతో దాడులు చేస్తున్నారని అన్నారు. బిజేపీ నాయకులు తలుచుకుంటే టీఆర్ ఎస్ నాయకులు రోడ్లపైకి రాలేరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజేపీ నాయకులు కారుపోతుల యాదగిరి గౌడ్, దేవేందర్, సంతోష్, తక్కళ్లపల్లి సుమన్ రావు, వేణు, బానోత్ రవికుమార్, గంగుల రాజ్ కుమార్, రాజు, పైడాకుల మల్లేష్, పచ్చిమట్ల తిరుపతి, మిరియాల పవన్, పచ్చిమట్ల అజయ్, కొత్త వీరస్వామి, బంటు మొగిళి, పిట్టల సాంబయ్య, కాసర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బంజరుపల్లిలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం

*ములుగు టౌన్, నవంబర్ 19, ప్రభాతవార్త*

సమాజ భాగస్వామ్యం ద్వారానే పాఠశాలల అభివృద్ది మరియు మనుగడ అధారపడి ఉంటుందని, విద్యార్థులలో ఆశించిన అభ్యసన సామర్థ్యాల సాధనకై ఉపాధ్యాయుల కృషితో పాటు తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ వహించి ఇంటివద్ద చదివించినట్లయితే పిల్లల్లో సామర్థ్య సాధన గణనీయంగా పెరుగుతుందని బంజరుపల్లి పాఠశాల హెచ్ ఎం సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి అన్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమావేశంలో హెచ్ ఎం మాట్లాడుతూ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి కనీస సామర్థ్యాల సాధనకై ఉపాధ్యాయులుగా తమవంతు బాధ్యతగా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మర్రిపెల్లి శ్రీలత, ఎస్ఎంసీ చైర్మన్ వనం సారయ్య, విద్యా కమిటీ కో ఆప్టేడ్ సభ్యులు తప్పట్ల గణపతి, ఉప సర్పంచ్ బల్గూరి ఐలమ్మ, పంచాయితీ కార్యదర్శి రాజశేఖర్, అంగన్‌వాడీ టీచర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వోన్నత పాఠశాలలో ఉచిత మెడికల్ క్యాంపు

## విద్యార్థులు చదువుకోవాలంటే ఆరోగ్యం బాగుండాలి

## జిల్లా విద్యాశాఖాధికారి ఎండీ అబ్దుల్ హై



మహబూబాబాద్, ప్రభాతవార్త:

విద్యార్థులు మంచిగా చదువుకోవాలంటే ఆరోగ్యం ఉన్నప్పుడే అది సాధ్యమవుతుందని జిల్లా విద్యాశాఖాధికారి ఎండీ అబ్దుల్ హై అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా ఉండకూడదని, వెంటనే తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయులకు సమస్యలు తెలపాలన్నారు. అనంతరం వైద్యులు వెంకన్న నాయక్, సురేందర్, రజిత, అమృ, విజయ లక్ష్మిలు సుమారు 400 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు చాగంటి ప్రభాకర్, రజిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు, మార్వాడీ మహిళా మంచు రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జవహర్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద వైద్య విద్యార్థికి ఆర్థిక సహాయం చేసిన పోలీస్

## రూ. 50వేల ఆర్థిక సహాయం చేసిన ఏసీపీ శ్రీనివాస్

భీమదేవరపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త

మాణిక్యాపూర్ గ్రామంలోని నిరుపేద వైద్య విద్యార్థికి ఏసీపీ శ్రీనివాస్ ఆర్థిక సహాయం చేశారు. మాణిక్యాపూర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి మంగ కోటేశ్వర్ దంపతులకు ముగ్గురు కుమార్తెలు మూడవ కుమార్తె అయిన ఐశ్వర్య నీట్ అర్హత ప్రవేశ పరీక్ష ద్వారా ప్రైవేట్ వైద్య కళాశాలలో సీట్ సాధించిన ఆర్థిక స్థోమత లేకపోవడంతో మానవత్వానికి మారుపేరుగా పోలీస్ శాఖ కాజీపేట ఏసీపీ శ్రీనివాస్ ఎల్కతుర్తి సీఐ నిరుపేద వైద్య విద్యార్థికి రూ. 50వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వంగర ఎస్సై మౌనిక రెడ్డి ముల్కనూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్ మాణిక్యాపూర్ సర్పంచ్ వేల్పుల రవి గాంధీనగర్ సర్పంచ్ తాళ్లపల్లి తులసమ్మ రాజయ్య తాళ్లపల్లి కుమార్ పోలీస్ సిబ్బంది గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాలు సుందరీకరణంగా తీర్చబడుతాయి

## అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకాడి

## మల విసర్జన రహిత గ్రామాలుగా మార్పు చెందాలి

సంగెం, నవంబర్ 19, ప్రభాతవార్త

ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాలు సుందరీకరణంగా తీర్చబడుతాయని వరంగల్ జిల్లా నూతన అదనపు కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకాడి అన్నారు. ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవం పురస్కరించుకొని వరంగల్ జిల్లా సంగెం మండల పరిధిలోని తీగరాజుపల్లి గ్రామాన్ని మొదటి సారిగా సందర్శించారు. స్వచ్ఛతా రన్ సంపూర్ణ స్వచ్ఛతలో భాగంగా స్థానిక సర్పంచ్ కరజుగుత్త రమాగోపాల్ ఎంపీటీసీ రంగరాజు నర్సిహస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవ సందర్భంగా గ్రామంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో మండల ప్రజాప్రతినిధులు మహిళ సంఘాలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయునీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రజలతో ఏర్పాటు గావించిన మానవహారంలో ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ పాల్గొని స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. సంపూర్ణమైన ఆరోగ్యం కోసం ఎన్టీఆర్ చౌరస్తా నుంచి గ్రామ పంచాయితీ కార్యాలయం వరకు అందరితో కలిసి స్వచ్ఛతా రన్ పరుగు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక గ్రామాల ప్రజాప్రతినిధులు ప్రజలతో భాగస్వాములై ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకొని మారుమూల గ్రామాలు సైతం అతి సుందరీకరణంగా తీర్చిదిద్దుకొని ఉత్తమ గ్రామాల్లో ప్రతి కుటుంబంలో తమ వ్యక్తిగల ఆరోగ్యం కోసం పరిశుభ్రత పాటించాలని స్వచ్ఛమైన గాలికోసం ప్రతి ఇంటి ఆవరణలో చెట్లను పెంచుకోవాలని ప్రతీ ఇంటికి మరుగుదొడ్ల కోసం రెండు సెప్టిక్ గుంటలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రోడ్ల వెంట మల విసర్జనలు చేయకూడదని గ్రామాల్లో చిన్నపిల్లలను మలవిసర్జనకోసం రోడ్ల వెంట కూర్చోపెడుతుంటారని అలా చేయకూడదని స్థానిక సర్పంచ్‌లు గ్రామాల్లో చాటింపు చేయించాలని గ్రామాల్లో వందశాతం మరుగుదొడ్లు పూర్తి చేసి, మల విసర్జన రహిత గ్రామాలుగా మార్పు చెందాలని తెలిపారు. సర్పంచ్‌లు ప్రజలు కలిసి పరిశుభ్రత కోసం వారానికి రెండు గంటలే కాకుండా ఒక గంట ఎక్కువ చేసిన అదివారి గ్రామ పరిశుభ్రత ఆరోగ్యం కోసమే అన్నారు. స్థానిక పంచాయితీ కార్యాలయానికి వెళ్లి వివిధ పనులకు సంబంధించిన 54 రకాల మినిట్ రిజిస్టర్స్ ఈజీఎస్‌రిజిస్టర్లు గంటన్నరపైన తనిఖీ నిర్వహించారు. ఇందులో 14 ఫోర్టీంత్ ఫైనాన్స్ జీపీ నిధుల ద్వారాచేసిన పలు అభివృద్ధిపనులపై సర్పంచ్‌రమాగోపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో చేసిన అభివృద్ధి పనులను క్షుణ్ణంగా వివరణ ఇవ్వడంతో కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం పల్లె ప్రకృతి వనం క్రీడా ప్రాంగణం, డంపింగ్ యార్డులను సందర్శించారు. ప్రకృతి వనం అంటే వనం లాగే ఉండాలని చిన్న చిన్న పూలమొక్కలు నాటితే అది వనం కాదని వనంకు కావాల్సిన మొక్కలు నాటాలని తెలిపారు. డంపింగ్‌యార్డులో వర్మికంపోస్ట్‌ను పరిశీలించారు. ఇందులో వానపాములు (ఎర్రలు) చనిపోవడం అసహనం వ్యక్తం చేశారు. మళ్లీ వానపాములు తీసుకురావాలని మరోసారి వస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమ్లాతండా గ్రామ సర్పంచ్ గుగులోతు మంగ్యానాయక్, డీఆర్‌డీఏ పీడీ మట్టమల్లి సంపత్ రావు. సంగెం మండల ఎంపీపీ కందకట్ల కళావతి, జడ్పీటీసీ గూడ సుధర్శన్ రెడ్డి, ఎంపీడీఓ మరుపట్ల కొంరయ్య స్థానిక ఎంపీటీసీ రంగరాజు నర్సింహస్వామి ఉప సర్పంచ్ ఎస్. రఘు, మాజీ ఎంపీపీ చొల్లేటీ వీరాచారి గ్రామ రైతుబంధు అధ్యక్షులు హింగే చిరంజీవి, పంచాయితీ కార్యదర్శి మమత, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం వంగరి శివప్రసాద్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కే.దేవేందర్ రావు, సొసైటీ డైరెక్టర్ ఎస్. భాస్కర్ రావు, వార్డు మెంబర్లు రంగరాజు అశోక్, మోడెం రాజు ముత్యాల సమ్మయ్య నాయకులు ఇటికాల లక్ష్మణ్ రావు, కే.గోపాల్ రావు, మాజీ డైరెక్టర్ జి.దస్రూనాయక్, బుట్టి కుమార్, మండల జిల్లా పరిషత్ అధికారులు, మహిళ సంఘాలు, ప్రభుత్వ, ప్రైవేటుపాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ బుర్ర సుమలత, తదితర స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





# లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరిత్య నేరం

## చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్




ప్రభాతవార్త ప్రతినిధి– హన్మకొండ:

గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరిత్య నేరమని చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ అన్నమనేని అనిల్‌చందర్‌రావు అన్నారు. బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా శనివారం డీఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయంలో గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం 1994, బాలల హక్కుల చట్టాలపై డీఎంహెచ్‌వో డాక్టర్ బి.సాంబశివరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అనిల్‌చందర్‌రావు పాల్గొని మాట్లాడుతూ వైద్య రంగంలో వచ్చిన ఆధునాతన మార్పులతో గర్భస్థ శిశువు ఆరోగ్యస్థితితో పాటు లింగనిర్ధారణ సైతం కొందరు గుర్తిస్తున్నారని, లింగ నిర్ధారణలో ఆడపిల్ల అని తెలియగానే గర్భాన్ని తొలగించడం బాధాకరమని అన్నారు. ఈ చర్యలను నిరోధించడానికి ప్రభుత్వం చట్టం సైతం చేసిందని, అయినప్పటికి కొందరు చట్టాన్ని అతిక్రమించి వ్యవహరిస్తున్నారని, అటువంటి వారిపై నిర్ధారణ కేంద్రాలపై నిఘా పెంచాలని, చట్టాన్ని అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.యాకుబ్‌పాషా, డా.గీతాలక్ష్మి, వి. అశోక్‌రెడ్డి, ఎస్.ప్రవీణ్‌కుమార్, ఎండి.ఇక్బాల్‌పాషా, రాగికృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి

## ఆన్‌లైన్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్



మహబూబాబాద్, ప్రభాతవార్త:

నేటి సమాజంలో కంప్యూటర్ వాడే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, ఈ మధ్య కాలంలో రోజురోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, ప్రైవేట్ కార్యాలయాలలో, ఫోటోగ్రాఫర్స్, కంప్యూటర్లపై పనిచేసేవారు తమ కంప్యూటర్‌ను జాగ్రత్తగా వినియోగించాలని, తెలియని లింకులపై క్లిక్ చేస్తే ప్రమాదాలు పొంచి ఉన్నాయని ఇలాంటి సమయంలో ఇంటర్నెట్ ద్వారా ఏదేని డౌన్‌లోడింగ్ చేసుకునే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# పద్మశాలి కార్తీక మాస వనబోజనానికి

# కుల బాంధవ్యులు తరలిరావాలి

## వనబోజనాలతో ధైవత్వంతో పాటు ఏకీకృతం అయ్యే అవకాశం

## పద్మశాలీల అభవృద్ధికి సంయుక్త పోరాటాలే ప్రదమ మార్గం

## వరంగల్ జిల్లా పద్మశాలి గౌరవ అధ్యక్షుడు కుసుమ సతీష్ బాబు

వరంగల్ నవంబర్19 ప్రభాతవార్త:

వరంగల్ ఖిలా ప్రాంగనంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పద్మశాలీల ఆద్వర్యంలో నేడు జరిగే కార్తీక మాస వనబోజన కార్యక్రమానికి కుల భాందవ్యులు అదిక సంఖ్యలో పాల్గొని ఐకమత్యం చాటాలని వరంగల్ జిల్లా పద్మశాలి గౌరవ అధ్యక్షుడు కుసుమ సతీష్ బాబు పిలవునిచ్చారు. శనివారం కోట ప్రాంగణంలో మైదానం ఏర్పాట్లను సమీక్షించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పద్మశాలి నాయకులు మాట్లాడుతూ ఖిలా వరంగల్ ప్రాంగణంలో నేటి ఉదయం 9:30కు మహాన్యాస రుద్రాభిశేఖాలు, అనంతరం సాయంకాలం ఐదున్నర వరకు వివిద సాంస్కృత కార్యక్రమాలు



నిర్వహంచ బడుతాయని. సాదనాసురుల విన్యాసాలు, మార్కొండేయ పురాణం నిర్వహంచ బడుతాయని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా కార్తీక వనబోజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దీనికి ఉమ్మడి వరంగలన జిల్లా పద్మశాలీల సహాయ సహకారాలు కీలకమని వారికి కుల భాందవ్యులు తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఇలాంటి కార్యక్రమాలతో పద్మశాలీల ఐక్యత తెలియడంతో పాటు పద్మశాలీలు పరస్పర కలయికలు సంభందాలు దృడపడుతాయని, ఈ కార్యక్రమానికి జాతీయ రాష్ట్ర జిల్లాల నాయకులు మేధావులు, సామాజిక వేత్తలు పాల్గొంటారని అన్నారు. శివకేశవుల పవిత్రమైన కార్తీక మాసంలో పద్మబ్రాహ్మనులు ప్రత్యేకంగా నిర్వహంచే వనబోజనాల కార్యక్రమం అని. ఈ పూజలో పాల్గొన్న భక్తులకు శివకేశవులు ఆశిస్సులు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్నాల నరేందర్, డిఎస్ మూర్తి, ఆడెపు రవిందర్, బచ్చు ఆనందం, గోరంట్ల రాజు, బేతి అశోక్, భైరి శ్యాం సుందర్, చిప్ప వెంకటేశ్వర్లు, తుమ్మ రమేశ్, సామల శ్రీధర్, కేదాస వెంకటేశ్వర్లు, మాచ బత్తుల కుమారస్వామి, తాళ్ల సమ్మయ్యా, వంగని సూర్య నారాయణ, నండల చందర్ బాబు, కనుకుంట్ల రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# తప్పును సరిదిద్దుకోవడం పునర్జన్మలాంటిది

**మత్తుకు బానిసైన యువతకు విముక్తి**

**వరంగల్ పోలీస్ కమీషనర్ డా.తరుణ్ జోషి**

**వరంగల్ క్రైం నవంబర్19 ప్రబాతవార్త:**

మత్తుకు బానిసైన యువత చేసిన తప్పును దిద్దుకుని సరైన మార్గంలో నడవాలని వరంగల్ పోలీస్ కమీషనర్ డా.తరుణ్ జోషి యువతకు పిలుపునిచ్చారు. మత్తుకు బానిసలైన యువతకు విముక్తి కలిగించేందుకు నయీకిరణ్ కార్యక్రమం ద్వారా బన్ను ఆరోగ్య సేవా సొసైటీ సహాకారంతో స్థానిక బన్ను రహాబినేషన్ సెంటర్లో ఏర్పాటు చేసిన రెండవ విడుత డీ అడిక్షన్ ముగింపు కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమీషనర్ డా.తరుణ్ జోషి ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ లో మత్తు సేవించి పోలీసులకు పట్టుబడిన ుయువతపై కేసులు నమోదు చేయడం మా లక్ష్యం కాదని దారి తప్పిన యువతకు సరైన మార్గ దర్శకం చేయడమే మా ప్రదాన లక్ష్యమని అన్నారు. మత్తుకు అలవాటు పడిన యువతకు కుటుంబ సబ్యులతో పాటు చికిత్సలు నిర్వహించి సమస్యను నిర్ధారించిన తర్వాతే భాదితుల స్థితి గతులను దృష్టిలో ఉంచుకుని వారికి దీర్గకాలిక చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ చికిత్స సమయంలో బాదితులు వివరాలు గోప్యనంగా ఉంచబడుతాయని, ఈ సమయంలో బాదితులకు వ్యక్తిగత కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ చికిత్స పూర్తిగా ఉచితంగా అందజేయడం జరుగుతుందని ఎవరైన మత్తుకు బానిస అయుతే చికిత్స పొందాలనుకునే వారు 9491860824 కు కాల్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచిచారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి పుష్పారెడ్డి, కాసీపేట ఎసిపి పి.శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ మహెందర్, ఎస్సై ఫసీ, స్థానిక కౌన్సిలర్ మానస రాంప్రసాద్, సేవా సమితి ఫౌండర్ చైర్మన్ డా.చరణ్ జిత్ రెడ్డి, అధ్యక్షుడు చంద్రజిత్ రెడ్డి, కార్యదర్శి, ఈ.వి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ కిరణన కుమార్ ఆచార్య రవికమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.









## కార్తీక మాస వన భోజనానికి ఆహ్వానం

**పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు**

**పోచమ్మమైదాన్, నవంబర్ 19, ప్రభాతవార్త**



గ్రేటర్ వరంగల్ జిల్లాలో ఆదివారం చింతల్ ఫ్లైఓవర్ బ్రిడ్జి చివరన ఉత్తరకోట మైదానంలో జరిగే వరంగల్ హన్మకొండ జిల్లాల పద్మశాలి కుల బాంధవులు కార్తీక మాస వనభోజన మహోత్సవంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా జిల్లా అధ్యక్షులు సేవాతత్పరుడు లయన్ డాక్టర్ ఆడెపు రవీందర్ కుల బాంధవులకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కుల పెద్దలు, ప్రముఖులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**నడికూడ,ప్రభాతవార్త:**

నడికూడ మండలంలోని నడికూడ,చౌటుపర్తి,రాయపర్తి గ్రామాల్లో ఐకేపి ఆద్వర్యంలో వరి దాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి.ఆయా గ్రామ సర్పంచ్‌ల ఆర్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మండల ఎంపిపి మచ్చ అనసూర్య జెడ్పిటిసి కొడెపాక సుమలత హాజరయి ప్రారంభించారు.ముఖ్య అతిదులుగా హాజరయిన పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బండి సారంగపాణి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతులకు అందుబాటులో ఉంటూ రైతులు పండించిన వరి దాన్యంకు మద్దతు ధర కల్పించి ప్రతీ గింజను కొనుగోలు చేయడం జరుగుతుంది.రైతులకు ఇబ్బందులు కలగకుండా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల కల్లాల నుండే కొనుగోలు చేసి మిల్లులకు తరలించడం జరుగుతుందన్నారు.అదే విదంగా రైతులు దళారులను నమి మ్మ మోసపోకుండా మార్కెట్ కమిటి ద్వారా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారట.మద్య దళారులను నమి మ్మ మోసపోవద్దని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ లింగమూర్తి,సర్పంచ్‌లు ఊర రవిందర్‌రావు,గూడెం క్రిష్ణమూర్తి,రావుల సరిత,ఎంపిటిసిలు అప్పం చేరాలు,పర్నెం మల్లారెడ్డి మరియు వార్డు సభ్యులు,ఏపిఎమ్ రమాదేవి,తెరాస మండల అద్యక్షుడు దుర్గెట్టి చంద్రమౌళి,టీఆర్ఎస్ గ్రామ నాయకులు,గ్రామ మహిళా సమాఖ్య సభ్యులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ముల్కనూర్‌లో స్వచ్ఛ రన్ కార్యక్రమం

**ప్రతి ఒక్కరూ పరిశుభ్రతపై అవగాహణ కలిగి ఉండాలి : డీఆర్‌డీఓ శ్రీనివాస్**



**భీమదేవరపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త**

ముల్కనూర్‌లో స్వచ్ఛరన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శనివారం ఎంపీడీఓ ఎల్ .భాస్కర్ ముల్కనూర్ గ్రామ సర్పంచ్ మాడుగుల కొమురయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం కార్యక్రమానికి డీఆర్‌డీఓ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి స్వచ్ఛ రన్ కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద స్వచ్ఛ్ ప్రతిజ్ఞ కార్యక్రమంలో డీఆర్‌డీఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రతపై అవగాహణ కలిగి ఉండాలని నివసించే ప్రదేశంలో అపరిశుభ్రంగా ఉండడం వల్ల వ్యాధులు ప్రబలించి వ్యాప్తి చెంది అనారోగ్యం పాలవుతారన్నారని, ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వినియోగించుకొని మల విసర్జన చేయాలని ఆరు బయట మలవిసర్జనలు చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్ ఎంపీఓ నాగరాజు ఏపీఓ కుమారస్వామి ఏబీఎం దేవానంద్ మండల అధికారులు కర్ర శ్రీధర్ రావు, ముల్కనూర్ గ్రామ కార్యదర్శి పూర్ణచందర్, మహిళలు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అందరికీ ఇండ్ల స్థలాలు ఉమ్మడిగా సాదిద్దాం.. సహకరించండి

**సీపీఐ రాష్ట్ర సమితి నాయకులు ఆదర్ శ్రీనివాస్**



**ఎల్కతుర్తి, నవంబర్ 19, ప్రభాతవార్త**

మండలం సూరారం గ్రామ శివారులో రెండో రోజు పేదలు గుడిసెలు వేసుకోవడం జరిగిందని వారిని ఉద్దేశించి సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆదర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎన్ని కేసులు పెట్టినా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పేదలకు భూమి ఇప్పించడం జరుగుతుందని ధైర్యంగా ఉండాలని పేద ప్రజలకు పిలుపునిచ్చారు. 556 సర్వే నెంబర్లు 51 ఎకరాల నాలుగు గుంటల భూమిని ఇల్లు లేని నిరుపేదలకు గుడిసెలు వేసుకొవడం జరుగుతుందన్నారు. వారికి కమ్యూనిస్టు పార్టీ సీపీఐ రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ ఎప్పటికీ చేదోడు వాదోడుగా ఉంటుందని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఎదురైనా ముందుండి పోరాటం చేస్తామన్నారు. వారిలో ఉండి ఈ భూమిని సాధించుకునేంతవరకు ఈ పోరాటం ఆగదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బీకేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర లక్ష్మణ్ జిల్లా సమితి సభ్యులు మర్రి శ్రీనివాస్ మండల సహయ కార్యదర్శి శనిగరపు రాజుకుమార్ మండల నాయకులు నిమ్మల మనోహార్ మర్రి విజయ్ సూర మొగిలి తండా మొండయ్య వెంకటయ్య అంబాల పట్నం స్వామి తిరుమల మల్లేష్ ప్రేమలత పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం ప్రజలందరూ ఆత్మీయులేనని భావించి బాధలలో ఉన్న ప్రతీ కుటుంబాన్ని పరామర్శిస్తున్న బీజేపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు. ఈ క్రమంలోనే ఇటీవల మృతి చెందిన వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన పలు కుటుంబాలను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి మృతి చెందిన వారి దశదిన కార్యక్రమాల్లో పాల్గొని చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపి ముఖ్య నాయకులు తాబేటి వెంకట్ గౌడ్, యోగానంద్, కందిమల్ల మహేష్, భాస్కర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నటశేఖర ఘట్టమనేని కృష్ణకు ఘన నివాళి

**హసన్‌పర్తి నవంబర్19 ప్రబాతవార్త:**

నగరంలోని 55వ డివిజన్‌లోని బీమారం సెంటర్లో ఎస్‌టిసెల్ దేవర సమ్మయ్య ఆద్వర్యంలో దివంగ సినమా సూపర్ స్టార్ నటశేఖర ఘట్టమనేని కృష్ణకు ఘనంగా నివాలులు అర్పించారు. ఈ సంధర్బంగా దేవర సమ్మయ్య మాట్లాడుతూ కృష్ణ మరణం సినిమా రంగానికి తీరని లోటని, ఆయన అభిమాణులు శోకసంద్రంలో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జక్కుల రజిత వెంకటేశ్వర్లు, సంగాల విక్టరీ బాబు, చంతల లక్ష్మణ్, అటికం రవిందర్, గుంజే సాయికుమార్, బూర శ్రీధర్, గుంజే సర్వేష్, ఉప్పు ప్రభాకర్, సంగాల కోటేశ్వర్, సంగాల డెవిడ్, సంగాల చిన్నాన్న, సంగాల రమేష్, సంగాల పండ్ల సుదర్శన్, రామకృష్ణ, ముసుకు సదానందం, కృష్ణశేఖర్, బిక్షపతి, తవితరులు పాల్గొన్నారు.



## శ్రీ గోవింద రాజు స్వామి ఆలయంలో నూతన అర్జిత సేవా టికెట్లు ప్రారంభం



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

గ్రేటర్ వరంగల్ మహానగరంలోని ప్రముఖ ప్రసిద్ధిగాంచిన గోవిందరాజుస్వామి దేవాలయ అభివృద్ధి కోసం అర్జిత సేవల ద్వారా ఆదాయం సమకూర్చేందుకు గాను టికెట్లు ప్రవేశపెట్టినట్లు ఆలయ కార్య నిర్వాహనాధికారి వై. రత్నాకర్ రెడ్డి పేర్కొన్నారు. వరంగల్ నగరంలోని ప్రసిద్ధిగాంచిన గోవింద రాజస్వామి దేవాలయం ప్రాంగణంలో స్థానిక కార్పోరేటర్ చింతాకుల అనిల్ కుమార్ దేవాలయ కార్యనిర్వాహనాధికారి రత్నాకర్ రెడ్డి, స్థానిక పెద్దలుచింతాకుల సునీల్ కుమార్, దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస స్వామి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రసిద్ధిగాంచిన గోవింద రాజుస్వామి దేవాలయం అభివృద్ధి కోసం నూతన అర్జిత సేవల ద్వారా నిధులు సమకూర్చేందుకు టికెట్లు ప్రవేశపెట్టినట్లు వారు తెలిపారు. ఇచ్చే దాతలకు రశీదులు అందివ్వడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి, వేణుమాధవ్ స్వామి, జగన్నాథ వేణుస్వామి, కుర్మాచలం గోవింద స్వామి, వరయోగుల వెంకటేశ్వరస్వామి, తదితరులు పాల్గొన్నారు.




## మృతుల కుటుంబాలకు పరామర్శలు

**జఫర్‌గడ్, నవంబరు19 ప్రభాతవార్త :**

మండలంలోని హిమాయత్‌నగర్ గ్రామానికిచెందిన తాటికాయల ఎల్లమ్మ మృతిచెందడంతో ఎమ్మెల్యే ఆమె భౌతికకాయంపై పూలమాలవేసి



నివాళులర్పించారు. ఈసందర్భంగా మృతురాలి కుటుంబానికి రూ.5వేలు ఆర్థికసాయం అందించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా తమ్మడపల్లి జి గ్రామానికిచెందిన తెరాస నాయకులు గుండ్రేటి నరేందర్‌రెడ్డి తండ్రి మాజీ పోలీస్‌పటేల్ ఇంద్రసేనారెడ్డి మృతిచెందగా పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు, సర్పంచ్ అశోక్, ఎంపీటీసీ శివయ్య, నాయకులు శ్రీనివాస్, నాగరాజు, రాజ్‌కుమార్, శంకర్ పాల్గొన్నారు.

**– మృతుల కుటుంబాలను పరామర్శించిన కడియం:**

మండలంలోని పలు గ్రామాల్లో మృతిచెందిన కుటుంబాలను ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పరామర్శించారు. ఈసందర్భంగా మండలంలోని కోనయాచలం గ్రామంలో ఉపసర్పంచ్ సింగారపు రఘుపతి తంనరడి సత్తయ్య ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను కడియం పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. తమ్మడపల్లి జి గ్రామానికిచెందిన తెరాస నాయకులు గుండ్రేటి నరేందర్‌రెడ్డి తండ్రి మాజీ పోలీస్‌పటేల్ ఇంద్ర సేనారెడ్డి మృతిచెందగా పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాక్‌రావు, ఎంపీటీసీలు ఎడ్ల వెంకటస్వామి, దేవేందర్, మాజీ జడ్పీటీసీ రాజేష్‌నాయక్, సర్పంచ్‌లు అన్నపు పద్మ, అశోక్, గాదెపాక అయోధ్య, గోనె జైపాల్‌రెడినడ, సుధాకర్‌బాబు, శ్రీదేవి పెద్దిరెడ్డి మంద మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు పిల్లలకు ఇచ్చే తరగని సంపద విద్య

**జనగామ టౌన్, నవంబరు19 ప్రభాతవార్త :**

తల్లిదండ్రులు పిల్లలకు ఇచ్చే తరగని సంపద విద్య అని జీసీడీవో గౌసియాబేగం అన్నారు. పట్టణంలోని వీవర్స్ కాలనీ ప్రధానోపాధ్యాయుడు తాండ్ర నాగరాజు ఆధ్వర్యంలో విద్యాకమిటీ చైర్‌పర్సన్, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో నిర్వహించిన తల్లిదండ్రులు – ఉపాధ్యాయుల సమావేశానికి ముఖ్య అతిథులుగా జనగామ విద్యాశాఖ సెక్టోరియల్ ఆఫీసర్ గౌసియాబేగం, వార్డుకౌన్సిలర్ గుర్రం భూలక్ష్మి హాజరయ్యారు. ఈసందర్భంగా గౌసియా బేగం తొలిమెట్టు అమలులో భాగంగా ఉపాధ్యాయుల విద్యాబోధనను, పాఠ్యప్రణాళిక పుస్తకాలను పరిశీలించి విద్యార్థుల ప్రతిభ నైపుణ్యాలను పరిశీలించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ తల్లిదండ్రులుగా పిల్లలకు ఇచ్చే తరగని సంపద విద్య అని, ప్రతీరోజు పిల్లలను పాఠశాలలకు పంపించాలని, ప్రభుత్వ పాఠశాలలను బ్రతికించేందుకు జరిగే కృషిలో తల్లిదండ్రులదే ప్రధాన పాత్ర అని, పిల్లల అభివృద్ధి క్రమాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించుకుంటూ కలిసి ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ చైర్‌పర్సన్ పుట్ట శశికళ, ఉపాధ్యాయునీలు సుజాత, మంగ పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

### -స్థాయిసంఘం సమావేశంలో జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

గ్రామాభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి ఆదేశించారు. జనగామ జిల్లాకేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయం నందు స్టాండింగ్ కమిటీ సమావేశాన్ని జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా జడ్పీ కార్యాలయంలో చైర్మన్ చాంబర్‌లో 1,2,4,7వ స్థాయి సంఘం సమావేశాలను పలుశాఖలపై జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి సమావేశం నిర్వహించి వాటి పరిధిలో జరుగుతున్న పనులను గురించి అధికారులతో చర్చించారు. జిల్లా ప్రజాపరిషత్ ద్వారా అందిన నిధులు, వాటి వినియోగం, గ్రామాలలో చేపట్టిన పనులపై అధికారులను చైర్మన్ సంపత్‌రెడ్డి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రతీ గ్రామంలో ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ ఏర్పాటు చేసుకున్నామని, వాటిని వినియోగిస్తు గ్రామాలను పరిశుభ్రంగా చేయాలని, ప్రతిరోజు చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలని సూచించారు. హరితహారం కింద నాటిన మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, నూతన పంచాయతీరాజ్ చట్టం ప్రకారం కనీసం 75శాతం సంరక్షించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంపత్‌రెడ్డి ఆదేశించారు. జిల్లాలో వానకాలం వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, పాలకుర్తి జడ్పీటీసీ శ్రీనివాస్, జనగామ జడ్పీటీసీ దీపికరెడ్డి, జఫర్గడ్ జడ్పీటీసీ బేబి, కోఆప్షన్ సభ్యులు మహ్మద్ మదార్, సీఈవో వసంత, స్టేషన్‌ఘన్‌పూర్ ఎంపీపీ రేఖ గట్టయ్య, జిల్లాపలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



## జఫర్‌గడ్‌లో పదిలక్షల విలువైన గంజాయి పట్టివేత -రెండు కార్లు స్వాధీనం

**జఫర్‌గడ్, నవంబరు19 ప్రభాతవార్త :**

మండలకేంద్రంలోని నల్లబండక్రాస్ వద్ద విశ్వసనీయ సమాచారంతో ఎస్ఐ బి.మాధవ్‌గౌడ్, తహసీల్దార్, ఆర్ఐ, పోలీస్ సిబ్బంది కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా వర్ధన్నపేట వైపునుంచి వస్తున్న రెండు తెల్ల షిఫ్ట్ డిజైర్‌కార్లు రావడం పోలీసులు గమనించగా వాటిలో ఉన్న వ్యక్తులు కార్లను వదిలేసి పారిపోవడానికి ప్రయత్నించగా పోలీసులు వారిని వెంబడించినా ఇద్దరు పారిపోగా ఆరుగురిని అదుపులోకి తీసుకుని విచారించగా మహారాష్ట్ర వాస్తవ్యులు అయిన వారు, అన్నవరం దగ్గర తుని నుంచి మహారాష్ట్రకు గంజాయి తరలిస్తున్నట్లు తెలిపారు. వారి కార్ల డిక్కిలు తెరిచి చూడగా సుమారు రెండుకిలోల చొప్పున 50ప్యాకెట్లలో వంద కిలోల గంజాయిని తహసీల్దార్ స్వప్న, ఆర్ఐ అనిల్ పంచనామా నిర్వహించి వంద కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని వాటితోపాటు ఐదు సెల్‌ఫోన్లు, రెండుకార్లు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితులలో ఎస్కే మహమూద్, మోయిన్‌షేక్ జబ్బార్, ఎస్టీ రహీమ్, వకిల్ హమ్మద్, ఫరూఖ్‌షా, నాయిమ్ అహ్మద్, మహరాష్ట్రకు చెందిన వారని తెలిపారు. అలాగే గంజాయి దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన జఫర్‌గడ్ ఎస్ఐని సిబ్బందిని వర్ధన్నపేట ఏసీపీ, సీఐ అభినందించారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు పదిలక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.



## మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

**జనగామ టౌన్, నవంబరు19 ప్రభాతవార్త :**

సర్వోదయ యూత్‌ఆర్గనైజేషన్ వారు అందిస్తున్న ప్రోత్సహకాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని డీఆర్‌డీఓ ఏపీడీ జి.రాంరెడ్డి అన్నారు. శనివారం సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, ఉషా ఇంటర్నేషనల్ వారు పట్టణంలోని వీవర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఆర్‌డీవో పీడీ రాంరెడ్డి హాజరై మాట్లాడారు. జనగామ జిల్లాలో ఇటువంటి మంచి కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు సంస్థను అభినందిస్తూ ప్రభుత్వం కూడా త్వరలోజనగామ జిల్లాలో 3వేల మంది మహిళలను గుర్తించి శిక్షణను ఏర్పాటు చేయడానికి యోచిస్తున్నట్లు తెలిపారు. శిక్షణలో సంస్థ సహాయ సహకారాలను తీసుకుని మహిళలను ఎంపిక చేసుకుంటామని తెలిపారు. అదేవిధంగా ప్లాస్టిక్ బ్యాగులను రద్దుచేస్తూ జ్యూట్, క్లాత్ బ్యాగులను కుట్టి ఆర్డర్‌ను ఉషా, సర్వోదయ సంస్థ ద్వారా శిక్షణ పొందిన మహిళలకు ఇస్తామని హామీ ఇచ్చారు. స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ తమవంతు సహాయంగా శిక్షణ పొందిన మహిళలకు పీఎంఆర్‌వై స్కీం ద్వారా 35శాతం సబినసడీ తో లోన్ ఇప్పిస్తామని తెలిపారు. వార్డుకౌన్సిలర్ భూలక్ష్మి నాగరాజు 15మంది మహిళలకు డ్రెస్ మెటీరియల్ బహుమతిగా అందించారు. కార్యక్రమంలో సర్వోదయ సిబ్బంది హెప్సిబా, శాంతరాజ్, కల్పలత, జనగామ జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు.



## వరల్డ్ టాయిలెట్ డే స్వచ్ఛత భారత్..

**లింగాలఘణపురం, నవంబరు19 ప్రభాతవార్త :**

వరల్డ్ టాయిలెట్ డే స్వచ్ఛత భారత్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని శనివారం కళ్లెం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రనజలకు, పాటశాల విద్యార్థిని విద్యార్థులకు పరిశుభ్రత వలన ఉపయోగాలు, అపరిశుభ్రత వలన కలిగే నష్టాలను వివరించారు. ఆ తరువాత గ్రామ వాసులకు పరుగుపందెం పోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో కళ్లెం గ్రామ వాసులతోపాటు వార్డుసభ్యులు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపకులు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ యువ కులు ఏలె శ్రీను, సాపురపు శేకరన, రజాజు మహేష్, తాటిపాముల రాంబా బు, షాడ అంజయ్య, కుమ్మరి శ్రీను పాల్గొన్నారు.

**– వీఎస్‌ఆర్‌నగర్‌లో..:**

**బచ్చన్నపేట..:**

వరల్డ్ టాయిలెట్ డేను పురస్కరించుకుని శనివారం వీఎస్ఆర్ నగర్ గ్రామంలో స్వచ్ఛత -రన్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతీ ఇంటికి రెండు గుంతల సురక్షిత మరుగుదొడ్ల నిర్మాణం, వాడకం గురించి అదేవిధంగా గ్రామంలోని ప్రతీ ఇంటి పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకునే విధంగా , తడిపొడి చెత్త నిర్వహణ గురించి అవగాహన కల్పించి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కోనేటి స్వామి, ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి, పంచాయతీ కార్యదర్శి రుబీనా, వార్డుసభ్యులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# పోడుదారులందరికీ న్యాయం చేయాలి

**-ఆదివాసీ గిరిజనుల ఆందోళన**

మల్హర్‌రావు, నవంబర్ 19, ప్రభాతవార్త

పోడుదారులందరికీ అధికారులు న్యాయం చేయాలని శనివారం ఆదివాసీ నాయకపోడు గిరిజనులు భూమి మెకాపై ఆందోళన చేపట్టారు. మండలంలోని పెద్దతూండ్ల గ్రామానికి చెందిన గిరిజనులు శనివారం మాట్లాడారు. 40సంవత్సరాల క్రితం శాత్రాజ్‌పల్లి రెవెన్యూ శివారులో సర్వే నెంబర్ 26లో సుమారుగా 70ఎకరాల భూమి, 65మంది కొమ్మకొట్టులోని బబ్బేర, కంది, ఉలువ, వరి తదితర పంటలు సాగు చేస్తూ జీవిస్తున్నట్లు తెలిపారు. ఈక్రమంలో 2004 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం లబ్దిదారులకు అంతిమ పట్టాలు సైతం ఇచ్చిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అటవీ హక్కుల చట్టం 2005ప్రకారం పోడు హక్కు పట్టా పత్రాలు కల్పిస్తామని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇటీవల అధికారులు సర్వే చేసి 65మంది పేర్లను అన్‌లైన్‌లో నమోదు చేసి, ఫోటోలు



తీయడం జరిగిందన్నారు. అయితే శనివారం అటవీ, రెవెన్యూ, పంచాయతీ అధికారులు విచ్చ కమిటీ సభ్యులందరినీ పిలువకుండా కేవలం గిరిజనులను మాత్రమే పిలిచి 11మందికి మాత్రమే భూహక్కు పత్రాలు వచ్చాయని తమను ఆందోళనకు గురిచేయడం సరికాదన్నారు. పదకొండు మంది పేర్లు ప్రకటించకుండ గోప్యంగా ఉంచడం ఏమిటని ప్రశ్నించారు. అధికారులు గిరిజనులు సాగు చేసుకుంటున్న 65మందికి న్యాయం చేయాలనీ కోరారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పటికటంచుకొని రిసర్వే చేసి 65మందికి హకుక పత్రాలు అందేలా చూడాలని లేకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు.




## జిల్లాలో ఈనెల 21 నుండి 25వరకు షర్మీల పాదయాత్ర

భూపాలపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మీల ఈనెల 21 నుండి 25 వరకు పాదయాత్ర కొనసాగుతుందని జిల్లా అద్యక్షుడు అప్పం కిషన్ వెల్లడించారు. శనివారం పాదయాత్ర రూట్ మ్యాప్‌ను విడుదల చేశారు. భూపాలపల్లి నియోజక వర్గంలోని రేగోండ, చిట్యాల, భూపాలపల్లి, గణపురం మండలాలు, మలుగు జిల్లాలోని వెంకటాపురం మండలాల్లో పాదయాత్ర సాగుతుందని అన్నారు. ఈనెల 21న రేగొండ మండలంలోని రూపిరెడ్డిపల్లి, దామరంచపల్లి, రేగొండ, రంగయ్యపల్లి, లింగాల క్రాస్ రోడ్, లింగాల, కొడవటంచ, మద్తపల్లి, కర్కపల్లి, వెంకటేశ్వరపల్లి, ఈనెల 22న చిట్యాల మండలంలోని గోపాల్‌పూర్, కొత్తపేట, వడితెల, దూత్‌పల్లి, భూపాలపల్లి మండలంలోని చెల్పూర్, ఈనెల 23న కొంపల్లి, కొంపల్లి తండా, గుడాడ్‌పల్లి క్రాస్, అన్‌సాన్‌పల్లి, భూపాలపల్లి, ఈనెల 24న మంజూర్‌నగర్, మాదవరావుపల్లి, బొబ్బలోనిపల్లి, బస్వరాజుపల్లి, ధర్మరావుపేట, గణపురం, రామాంజపురం, ఈనెల 25న బుద్దారం, శాత్రాజుపల్లి, కేశవపూర్, నర్సాపురం, సింగరగుంట, బందారుపల్లి, ములుగులో పాదయాత్ర చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. నాయకులు తిరుపతి, సురేష్, రమేష్, మహేందర్, రాజుకుమార్, ప్రవీన్, సతీష్, సురేందర్, ప్రసాద్ పాల్గొన్నారు.

## స్థంభంపల్లిలో పశువులకు ముద్ద చర్మ వ్యాధి టీకాలు

మహముత్తారం, నవంబర్ 19, ప్రభాతవార్త



మండలంలోని స్థంభంపల్లి పికే గ్రామంలో పశువులకు ముద్ద చర్య వ్యాధి నిరోధక వ్యాధి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పశు వైద్యాధికారి డా.వెంకటేష్ తెలిపారు. శనివారం స్థంభంపల్లి, సింగారం గ్రామంలో 386పశువులకు ముద్దచర్మ వ్యాధి నిరోధక వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మొక్క రాజేశ్వరి, డా.వెంకటేష్, శ్రీనివాస్, రమేష్, సారయ్య, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రైతుబంధు మండల అధ్యక్షుడు పరామర్శ

మహముత్తారం, నవంబర్ 19, ప్రభాతవార్త



మహము త్తారం మండలం లోని దొబ్బలపాడ్ గ్రామానికి చెందిన జరుపుల రాజు నాయక్ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని శనివారం రైతు బంధు మండల అధ్యక్షుడు మార్క రాము గౌడ్ పరామర్శించారు. రూ.2వేల ఆర్థిక సహాయంను అందించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు.

## అభివృద్ధి పనులపై ములుగుపల్లిలో గ్రామ సభ

మహముత్తారం, నవంబర్ 19, ప్రభాతవార్త

మండలంలోని ములుగుపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ అధ్యక్షతన శనివారం అభివృద్ధి పనులపై గ్రామసభను నిర్వహించారు. ఉపాధిహమీ పథకంలో చేపట్టవలసిని పనుల గురించి చర్చించి తీర్మాణం చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దయ్యాల మీనా, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, వార్డు సభ్యులు కొర్రల్ల సమ్మయ్య, పుట్టపాక వీరస్వామి, గర్రేపల్లి శ్రీనివాస్, పెద్దల సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



## విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

**-జిల్లా వైద్యాధికారి డా.శ్రీరామ్**

మహముత్తారం, నవంబర్ 19, ప్రభాతవార్త



విధులపట్ల అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్యాధికారి డా.శ్రీరా మ్ హెచ్చరించారు. శని వారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి, వైద్యాధికారి ఆధ్వర్యంలో ఇమ్యూనైజేషన్, డెలివరీస్, టిబి మొదటి, రెండవ, మూడవ తెమడ పరీక్షల వివరాలపై సమీక్ష సమావేశాన్ని తీసుకున్నారు. ఈసమావేశంలో వారితో పాటు డిఐఓ, ఎమ్ఓ ఉన్నారు.

## ఘనంగా ఇందరాగాంధీ జయంతి వేడుకలు

మహముత్తారం, నవంబర్ 19, ప్రభాతవార్త



మహముత్తారం మండలకేంద్రంలో భారతదేశ తొలి మహిళ ప్రధానమంత్రి భారతరత్న ఇందిరాగాంధీ 105వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడువలి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి తీపి పంపకాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాబు, ఎస్టీసెల్ అధ్యక్షుడు అనుప వెంకటయ్య, వార్డుసభ్యుడు రామ్‌టెంకి ప్రసాద్, లింగమల్ల మల్లేష్, జోడే విజేందర్, పుట్టల దేవేందర్, గుండాల మహేందర్, కొండగోర్ల అశోక్, మాడెం ప్రసాద్, యూత్ నాయకులు పక్కల రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి అరవింద్ ఇంటిపై దాడి అమానుషం

**-బిజేపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి**

**-కాటారం ప్రధాన కూడలిలో బిజేపి ఆధ్వర్యంలో నిరసన**

కాటారం, నవంబర్ 19, ప్రభాతవార్త

బిజేపి రాష్ట్ర నాయకులు, నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ఇంటిపై దాడి అమానుషమని బిజేపి కాటారం మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలలో ఎంపి అరవింద్ ఇంటిపై టిఆర్ఎస్ ప్రభుత్వ పిరికిపంద చర్యగా భావిస్తూ నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజలు నిజాం నిరంకుశ పాలనను మరోమారు చూస్తున్నారని రానున్న రోజుల్లో బిజేపి పార్టీకి ప్రజలు పట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని అన్నారు. ఈకార్యక్రమంలో బిజేపి జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్రప్రసాద్, జిల్లా ఓబిసీ మోర్చా ఉపాధ్యక్షుడు గోనె రాజిరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి మంత్రి సునీల్, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొలుగూరి రవీందర్, దుద్దిళ్ల రాజబాబు, మల్కా మధుసూదన్ రావు, గంట రామచందర్, తోకల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మద్ధతు ధర

**-ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

మల్హర్‌రావు, నవంబర్ 19, ప్రభాతవార్త



ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్ధతు ధర లభిస్తుందని పిఏసిఎస్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావు అన్నారు. శనివారం మండలకేంద్రంలోని తాడిచర్లలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో వెలుమలపల్లి, మండలంలోని చిగురుపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు గోనె శ్రీనివాస రావు, సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, వైస్ ఎంపిపి బడితెల స్వరూప-రాజయ్య, పిఏసిఎస్ డైరెక్టర్‌లు వొన్న తిరుపతి రావు, సురేష్, సంగెం రమేష్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, కోట రవి, వాల యాదగిరి రావు, కేడిసిసి బ్యాంకు మనేజర్ వెంకటరాజం, ఏఈఓ శిరీష, మనీషా, రైతులు పాల్గొన్నారు.

## పోడుదారులకు హక్కుపత్రాలు కల్పించాలి

మల్హర్‌రావు, నవంబర్ 19, ప్రభాతవార్త

పోడుదారులకు న్యాయం చేసి హక్కు పత్రాలు కల్పించాలని మండలంలోపి నాచారం గ్రామం టిఆర్ఎఫ్ఆరన కమిటీ ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా శనివారం మాట్లాడుతూ..నాచారం గ్రామంలో కమిటీ సభ్యులు ఇటీవల పలు అక్రమాలకు ప్లాపడుతున్నారనే వాఖ్యాలు అవాస్తవం అని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. గ్రమాంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసీ తదితర నిరుపేద పోడు రైతులకు న్యాయం జరిగేలా పోరాటం చేయడమే ఆర్ఓఎఫ్ఆర్ కమిటీ లక్ష్యం అన్నారు.

# జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఓటరు నమోదు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

**భూపాలపల్లి ఓటర్ రోల్**

**పరిశీలకులు భారతి లకావత్ నాయక్**

*భూపాలపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త*

ఓటర్ నమోదు ప్రక్రియ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఓటరు రోల్ పరిశీలకులు భారతి లకపతినాయక్ సంబందిత అధికారులను ఆదేశించారు. ఓటరు నమోదు కార్యక్రమ అమలుపై శనివారం జెన్‌కో గెస్ట్ హౌజ్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రాతో కలసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు హక్కు అందించేలా అధికారులు పని చేయాలన్నారు. జిల్లాలో విడుదల చేసిన డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో గల



అభ్యంతరాలు, నూతన ఓటరు నమోదు ప్రక్రియ క్లయిమ్స్‌కు సంబంధించి ధరఖాస్తులను నవంబర్ 9 నుండి డిసెంబర్ 8 వరకు ఆన్‌లైన్‌లో లేదా బూత్ స్థాయి అధికారికి, తహసిల్దార్ కార్యాలయంలో సమర్పించాలని స్పష్టం చేశారు. ప్రతి వారం నూతన ఓటరు నమోదు కోసంవస్తున్న ధరఖాస్తుల వివరాలను రాజకీయ పార్టీలకు అందజేయాలని సూచించారు. ఓటరు ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన ఓటరు వివరాలు క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి తొలగించాలని అన్నారు. జిల్లాలో 317 పోలింగ్ కేంద్రాలలో బూత్ స్థాయి అధికారులను నియమించామని, రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజంట్లను త్వరగా నియమించాలన్నారు. ఓటరు నమోదు ప్రక్రియలో 10వ తరగతి సర్టిఫికెట్‌లో ఉన్న పుట్టినతేదిని పరిగణలోకి తీసుకోవాలని అన్నారు. జిల్లాలో 3,60,573 జనాభా ఉందని, అందులో 2,56,351 మందికి ఓటు హక్కు కల్పిస్తూ జాబితా డ్రాఫ్ట్ సిద్దం చేశామని కలెక్టర్ వెల్లడించారు. ఈ సమావేశంలో ఆర్డిఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు టీబీజీకేఎస్ బ్రాంచీ కమిటీ సమావేశం

*కోల్‌బెల్ట్, నవంబర్ 19, ప్రభాతవార్త*

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టీబీజీకేఎస్ భూపాలపల్లి బ్రాంచీ కమిటీ సమావేశం ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించటం జరుగుతుందని బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ కొక్కుల తిరుపతి తెలిపారు. మంజూర్‌నగర్ ఇల్లందు క్లబ్ హౌజ్‌లో నిర్వహించే సమావేశంకు ముఖ్య అతిధులుగా భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, యూనియన్ అద్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి వెంకట్రావ్, మిర్యాల రాజిరెడ్డి హాజరు అవుతున్నందున బ్రాంచీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## ఇందిరాగాంధీ 105వ జయంతి

*భూపాలపల్లి రూరల్, నవంబర్ 19, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో శనివారం స్వర్గీయ ఇందిరాగాంధీ 105వ జయంతిని పురస్కరించుకొని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటంకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పీసీసీ మెంబర్ చల్లూరి మదు, పట్టణ అద్యక్షుడు ఇస్లావత్ దేవన్, నాయకులు బుర్ర కోంరయ్య, కూనమల్ల రాజయ్య, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, బౌతు రాజేష్, పోనగంటి శ్రీనివాస్, కంచర్ల సదానందం, రమణాచారి, మహేష్, రజనీకాంత్, సురేష్, పాల్గొన్నారు.

## ఆరేళ్లయినా పట్టించుకోరా....?

*భూపాలపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలో కూరగాయల మార్కెట్ నిర్మాణం చేపట్టి ఆరు సంవత్సరాలు గడచినా ప్రజలకు అందుబాటులోకి రాలేదని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ఇంచార్జీ నాగుల అరవింద్ అన్నారు. శనివారం పట్టణంలో నిర్మాణంలో ఉన్న కూరగాయల మార్కెట్‌ను పరిశీలన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజల కోసం 2016 డిసెంబర్‌లో నిర్మాణ పనులను చేపట్టినప్పటికి ఆరు ఏళ్లు గడుస్తున్నా వినియోగంలోకి రాలేదని అన్నారు. ఆరు ఏళ్ల నుండి కూరగాయల వ్యాపారులు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ చిన్న చిన్న షెడ్లూ వేసుకొని వ్యాపారం సాగిస్తున్నారని అన్నారు. ఇప్పటికైన ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి కూరగాయల మార్కెట్‌ను త్వరలో తెరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాడి నితిన్, తిరుపతి పాల్గొన్నారు.

## మహాసభల పోస్టర్ విడుదల

*భూపాలపల్లి రూరల్, నవంబర్ 19, ప్రభాతవార్త*

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం శోభన్ కోరారు. భూపాలపల్లి పట్టణంలో శనివారం మహసభల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవంబర్ 27,28,29 తేదీలలో నల్గోండలో సంఘం రెండవ మహాసభలు నిర్వహిస్తున్నందున రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. అనంతరం సంఘం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అద్యక్షులుగా ఆత్మకూరి స్వామి, ఉపాద్యక్షులుగా రాధారపు మల్లయ్య, కార్యదర్శిగా చింతల రజనీకాంత్, సహాయ కార్యదర్శిగా గాదె లక్ష్మయ్య, కమిటీ సభ్యులుగా ఓదెలు, బొట్ల రమేష్, చిలపాక భద్రయ్య, నీలాల దేవేందర్, కట్టికోల్ల పర్వతాలు ఎన్నికయ్యారు.



## దళిత సమస్యలు పరిష్కరించాలి

*భూపాలపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త*

దళితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. పట్టణంలోని కారల్‌మార్క్స్ కాలనీలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో దేవేందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బందు పధకంను కొందరికే కాకుండా ప్రతి ఎస్సీ కుటుంబానికి అందజేయాలని కోరారు. దళిత బందుతో ఎస్సీ కార్పోరేషన్ నిర్వీర్యం అయిందని, గత నాలుగేళ్లుగా ఎస్సీలకు రుణాలు ఇవ్వకుండా దాట వేస్తున్నారని అన్నారు. 342 జీవో ప్రకారం




ప్రతి దళిత కుటుంబానికి 101 యూనిట్ల నుండి 300 వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని, సంక్షేమ హాస్టల్‌లలో విద్యార్థులకు దుప్పట్లు, రగ్గులు, దోమ తెరలు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షుడు మహేందర్, నాయకులు బొట్ల రమేష్, చిలుపాక భద్రయ్య, నీలాల దేవేందర్, రాజశేఖర్, సుమన్, సారయ్య, సాగర్, రవీందర్ పాల్గొన్నారు.

## గ్రంధాలయాలు సమాజాభివృద్దికి బంగారు బాటలు వేస్తాయి

*భూపాలపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త*

గ్రంధాలయాలు సమాజాభివృద్దికి బంగారు బాటలు వేస్తాయని భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ అన్నారు. 55వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని మైనార్టీ గురుకుల కళాశాలలో విద్యార్థులకు ముగ్గుల, క్వీజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంకు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ అద్యక్షత వహించగా చైర్ పర్సన్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తక పఠనం ఎంతో అవసరమని, ప్రతి విద్యార్థి దశ నుండి గ్రంధాలయంకు వెళ్లి పుస్తక, దిన పత్రికలను చదవటం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఎన్నో పరిశోధనలు సైతం గ్రంధాలయాల నుండి వచ్చినవే అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ కార్యదర్శి శ్రీలత, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, సభ్యులు పగడాల ఐలయ్య, ఎన్నంపల్లి మహేష్, కోల రాజమల్లు హాజరు కాగా క్విజ్ మాస్టర్‌గా కుసుమ క్రిష్ణమోహన్ హాజరయ్యారు.



## ప్రవేట్ ఆల్భంను విడుదల చేసిన సింగరేణి జీఎం

*భూపాలపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త*

సింగరేణి కమ్యూనికేషన్ సెల్ కో ఆర్డినేటర్ ఉత్తమ్ కుమార్ మల్లిక్ , ఆజంనగర్‌కు చెందిన కొత్తూరి రాజేందర్ రచించిన ప్రవేట్ ఆల్బంను శనివారం భూపాలపల్లి ఏరియా జీఎం బల్లారి శ్రీనివాసరావు విడుదల చేశారు. జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కొత్త మాటు కాడ కోండ్ర కలిపిన అనే పాట సీడీని విడుదల చేసిన జీఎం ఉత్తమ్ కుమార్ మల్లిక్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధికార



ప్రతినిధి అజ్మీర తుకారాం, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ బోడ శ్యాంప్రసాద్, సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ షరీఫ్, ఏఐటియుసి నాయకులు కొరిమి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఎర్రజెండాతో ఎరుపెక్కిన మానుకోట

### - అరుణోదయ కళాకారులతో కళా ప్రదర్శన
### - ప్రారంభమైన రాష్ట్ర 6వ మహాసభలు

*మహబూబాబాద్, నవంబర్ 19, ప్రభాతవార్త:*

భూమి కోసం, భుక్తి కోసం సాయుధ పోరాటం కోసం అనేక ఉద్యమాలు చేపట్టి ఎంతోమందికి పోడు భూముల రక్షణతో పాటు అనేక సమస్యలను అరుణోదయ సంస్కృతి సమైఖ్య కళాబృందం సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ ఆధ్వర్యంలో పరిష్కారం చూపారు. నేటికీ ఆ పార్టీ చేసిన పోరాటాలు ఏజెన్సీ ప్రారంతంలో అనేక మంది ఆదివాసి గిరిజనులతో పాటు ఇతర సామాజిక వర్గాల రైతులు జీవిస్తున్నారు. ఈ క్రమంలోనే శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అరుణోదయ సంస్కృతి సమైఖ్య రాష్ట్ర 6వ మహాసభలను ప్రారంభించారు. ముందుగా పట్టణంలోని ప్రధాన వీధులలో అరుణోదయ కళాబృందంతో నాయకులు ఆటపాటలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఓసి క్లబ్ ఆవరణలో మహాసభను నిర్వహించారు. ఈ సభలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొ॥ ఖాసీం మాట్లాడుతూ నేడు దేశంలో, రాష్ట్రంలో ప్రజలపై జరుగుతున్న దాడులను అరుణోదయ సాంస్కృతిక సమైఖ్య ద్వారా ప్రజలను చైతన్యపరిచి తిప్పికొట్టాలన్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం హైద్రాబాద్‌లో ఉస్మానియా యూనివర్సిటీలో ప్రారంభమైన అరుణోదయ సాంస్కృతిక సమైఖ్య అనేక ప్రజా పోరాటాలలో భాగస్వాములై ఉందన్నారు. ఆనాడు ఎందరో మహనీయులు తమ కళారూపంతో ప్రజల కోసం పాటుపడుతూ ప్రాణాలిచ్చిన వీరులని కొనియాడారు. ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసి గిరిజనులతో పాటు ఇతర సామాజిక వర్గాల ప్రజల కోసం నిరంతరం శ్రమించి జీవులన్నారు. అలాంటి కళాకారుల త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తించాలని భవిష్యత్తు పోరాటాల వైపు పయనించాలన్నారు. ఈ సభలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి మండల వెంకన్న, పార్టీ జిల్లా కార్యదర్శి బండారు ఐలయ్య, నాయకులు నాగన్న, మధు, ఝాన్సీ, హలావత్ లింగ్యా నాయక్, కుక్కముడి యాకయ్య, ఎస్‌కె.





మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## దేశాభివృద్ధిలో ఇందిరాగాంధీ పాత్ర కీలకం

### - కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు

*మహబూబాబాద్, నవంబర్ 19, ప్రభాతవార్త:*

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇందిరాగాంధీ, ఆమె తండ్రి జవహర్‌లాల్ నెహ్రూ అనేకమంది మేధావులు దేశాభివృద్ధి కోసం ఎనలేని



సేవ అందించారని కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షులు, వార్డు కౌన్సిలర్ పోతురాజు రాజు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి ఆమె జయంతి వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం దేశంలో ఎన్నె సంస్కరణలు తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డా॥ భూక్యా మురళీనాయక్, మహిళా మండలాధ్యక్షురాలు స్వర్ణలత, సత్యమనోరమ, మాజీ వార్డు కౌన్సిలర్ చెలమల్ల నారాయణ, లక్ష్మి, ప్రసాద్, రజనీకాంత్, కోడి శ్రీనివాస్, దళ్‌సింగ్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు భావితరాల భవిష్యత్తుకు పునాదులు

### - ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 19, ప్రభాతవార్త:*

నేటి సమాజంలో విద్యార్థినీ విద్యార్థులకు, మేధావులకు గ్రంథాలయాలు భావితరాల భవిష్యత్తుకు పునాదులుగా ఉంటాయని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్‌రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతోమంది గ్రంథాలయాలలో చదువుకొని మేధావులుగా, ఉన్నత పదవులను అధిరోహించారని, ఆ దిశగా గ్రంథాలయాలు ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థినీ విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జెర్రిపోతుల వెంకన్న, గ్రంథాలయ పాలకమండలి సభ్యులు నిమ్మల శ్రీనివాస్, పెద్ది సైదులు, నాయకులు మంగళంపల్లి కన్న, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే నాయకులు ప్రజల్లో ఉండాలి

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 19, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో టీఆర్ఎస్ పాలనలో సామాన్య ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుందని, ఇలాంటి సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ప్రతి నియోజక వర్గంలో నాయకులను ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పోరాటాల వైపు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని టిపిసిసి ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు వెంకట్ నాయక్ తెలిపారు. శనివారం హైద్రాబాద్‌లో గాంధీభవన్‌లో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం ఆయన మాట్లాడుతూ వరంగల్ రైతు డిక్లరేషన్‌తో పాటు భారత్ జుడో యాత్ర విజయవంతంగా ముగిశాయని దాంతోపాటు ప్రత కార్యకర్త రైతు డిక్లరేషన్ ప్రతి గడపగడపకు తీసుకుపోలేదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోలు, డీజిల్, గ్యాస్, నిత్యావసర ధరల పెంపు, జిఎస్టీ, ధరణి పోర్టల్, చదువుకున్న నిరుద్యోలకు ఉపాధి అవకాశాలు లేక ఇలాంటి సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర ద్వారా జనాలలోకి వెళ్లాలని అప్పుడే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కోరడం జరిగిందని తెలిపారు. కలిసిన వారిలో లింగాల వీరభద్రం గౌడ్, తేజావత్ శంకర్ నాయక్, పుణ్యపూర్తి ఐలయ్య, బోడ రవినాయక్, తదితరులు పాల్గొన్నారు.



## టీఆర్ఎస్ గుండాల్లారా కబర్ధార్

### - బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్

*దంతాలపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త:*

ఇటీవల బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్ ఇంటిపైన టీఆర్ఎస్ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని టీఆర్ఎస్ పార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు రాష్ట్రంలో మోడీ నాయకత్వంలో బిజెపి బలపడుతుందని కుళ్లు, కుతంత్రాలతో టీఆర్ఎస్ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని, ఇలాంటి దాడులను తీవ్రంగా ఖండిస్తూ రానున్న రోజుల్లో ప్రజలే తిరగబడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు సందేళ్ల శ్రీనివాస్, డోర్నకల్ నియోజకవర్గ కన్వీనర్ తాడ పూర్ణచందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దాసరి మురళి, అల్లం సాయికుమార్, చింత శివకుమార్, కోడి బుచ్చయ్య, భిక్షపతి, ఉమేష్, మహిళా మోర్చ మండలాధ్యక్షురాలు సారెడ్డి రాణి రెడ్డి, పెరుమాళ్ల కృష్ణ, పాల్గొన్నారు.



## నూతనంగా నిర్మించిన మానుకోట కలెక్టరేట్‌కు దాశరధి పేరు పెట్టాలి

### - తెలంగాణ జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 19, ప్రభాతవార్త:*

నూతనంగా నిర్మించిన మానుకోట కలెక్టరేట్‌కు దాశరధి పేరు పెట్టాలని తెలంగాణ జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఇటీవల శంతన్ రామరాజు జిల్లా కలెక్టర్ కె. శశాంకను కలిసి వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానుకోట జిల్లా, చిన్నగూడూరు మండల కేంద్రంలో 1952లో జన్మించిన దాశరధి కృష్ణమాచార్యులు కవి, రచయితే కాకుండా గొప్ప స్వాతంత్ర్య సమరయోధులు అని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటానికి తన అక్షర కరవాలంతో నాటి నిరంకుశ నైజాం ప్రభుత్వంపై అక్షరాయుధాన్ని సంధించిన ధీశాలి అని కొనియాడారు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ సాగిన దాశరధి విప్లవ సాహిత్యం స్ఫూర్తితో తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడిందన్నారు. దాశరధి సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారికి సమున్నత గౌరవం కల్పించారన్నారు. భవిష్యత్ తరాలకు సైతం దాశరధి రచనలు, సేవలు, పోరాటం, స్ఫూర్తిదాయక కరదీపిక అని అన్నారు. అలాంటి మహనీయుని పేరు నూతనంగా నిర్మించిన కలెక్టరేట్ కార్యాలయానికి పెట్టడం సముచితమన్నారు.



# కాపాడే అధికారులే నిర్లక్ష్యం చేస్తున్నారు

నెల్లికుదురు, నవంబర్ 19, ప్రభాతవార్త:
రాష్ట్రంలో రెండవసారి టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి జిల్లా స్థాయితో పాటు మండల స్థాయి, గ్రామ స్థాయి బడా స్థాయి అధికార పార్టీ నాయకులంతా ఎక్కడ భూములు కనబడితే తెల్లవారేసరికి కబ్జా చేస్తూ దర్జాగా విక్రయాలు జరుపుతున్నారు. ఇలాంటి సంఘటనే మండలంలోని చిన్ననాగారం గ్రామంలో అధికార టీఆర్ఎస్ పార్టీకి చెందిన రైతుబంధు గ్రామ కోఆర్డినేటర్ గ్రామంలోని ఊరచెరువు శిఖం భూమి తన వ్యవసాయ భూమికి ఆనుకొని ఉందని చెరువు శిఖం భూమిని దర్జాగా కబ్జా చేసి ఆక్రమించుకొని యథేచ్ఛగా సాగు చేసుకుంటున్నారని గ్రామ ప్రజలు వెల్లడించారు. గత కొన్ని సంవత్స రాలుగా గ్రామంలో ఎవరైనా చనిపోతే ఆ ప్రాంతంలోనే దహన సంస్కారాలు చేసేవారని ప్రస్తుతం ఆ చెరువు శిఖం భూమిని సాగు చేస్తుండడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇలాంటి భూములను కాపాడాల్సిన రెవెన్యూ అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరించడమా లేక అధికారుల అండదండలతోనే భూముల ఆక్రమణలకు గురవుతున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇలాగైతే మండలంలోని ఏ ఒక్క ప్రాంతంలో కూడా చెరువు శిఖం భూములు ఉండకుండా పోయే ప్రమాదముందని ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



**... భూములను ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటాం**
**..... తొర్రూరు ఆర్డీవో ఎల్. రమేష్**

ఎవరైనా సరే ప్రభుత్వ భూములు కాని, చెరువు శిఖం భూములు కాని ఆక్రమిస్తే తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, ఎక్కడైనా భూములు అన్యాక్రాంతం అవుతున్నట్లు ఫిర్యాదు చేస్తే తక్షణమే శాఖాపరమైన చర్యలు తప్పవని తొర్రూరు ఆర్డీవో ఎల్. రమేష్ అన్నారు.

## దేశానికి తొలిమహిళ ప్రధాని ఇందిరాగాంధీ

నెల్లికుదురు, నవంబర్ 19, ప్రభాతవార్త:
భారతదేశానికి తొలి మహిళ ప్రధానిగా ఇందిరాగాంధీ ఎంతో సేవలందించిందని మండల కాంగ్రెస్ పార్టీ, ఓబిసి మండలాధ్యక్షులు వరిపల్లి పూర్ణచందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో ఇందిరాగాంధీ 105వ జయంతిని పురస్కరించుకొని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి గరీబీ హఠావో అనే నినాదంతో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతో కృషి చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమార్, వార్డు సభ్యులు రత్నారపు యాకయ్య, బత్తిని మల్లయ్య, సారంపల్లి ఉపేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలులో రైతులను మోసం చేయవద్దు

**- మండల వైస్ ఎంపీపి జల్లె వెంకటేష్**

నెల్లికుదురు, నవంబర్ 19, ప్రభాతవార్త:
రైతులు ఎండనక, వాననక ఎంతో కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే ఎలాంటి మోసాలకు పాల్పడకుండా ధాన్యం కొనుగోలు చేయాలని మండల వైస్ ఎంపీపి జల్లె వెంకటేష్ అన్నారు. శనివారం మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో ప్రాధమిక వ్యవసాయ సహకార బ్యాంకు ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. అనంతరం ఆయన ప్రారంభించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రైవేట్, రైతు వ్యతిరేక నల్లచట్టాలు తీసుకువస్తే దానికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాకయ్య, ఉపసర్పంచ్ యాకాంతం, భిక్షం, లింగమూర్తి, అమీర్ పాషా, పిడుగు యాకయ్య, సీఈవో యాదగిరి, సతీష్, ఉపేందర్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**- స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్**

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 19, ప్రభాతవార్త:
ప్రతి సంవత్సరం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ పరిధిలోని 36వ వార్డు వెంకటేశ్వర బజారులో ఉన్న వేంకటేశ్వర స్వామి దేవాలయంలో కళ్యాణ మహోత్సవ వేడుకలు శనివారం కన్నుల పండుగగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ హాజరై స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం స్వామివారిని పట్టణ ంలోని ప్రధాన వీధులలో డప్పువాయిద్యాలతో భక్తి శ్రద్ధల నడుమ ఊరేగించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు గద్దె నీరజారవి, మార్నేని వెంకన్న, టీఆర్‌యస్ యూత్ అధ్యక్షులు, ఆటో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి, నాయకులు గోగుల రాజు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి

**- ఆన్‌లైన్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**- జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్**

మహబూబాబాద్, నవంబర్ 19, ప్రభాతవార్త:
నేటి సమాజంలో కంప్యూటర్ వాడే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, ఈ మధ్య కాలంలో రోజురోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, ప్రైవేట్ కార్యాలయాలలో, ఫోటోగ్రాఫర్స్, కంప్యూటర్లపై పనిచేసేవారు తమ కంప్యూటర్‌ను జాగ్రత్తగా వినియోగించాలని, తెలియని లింకులపై క్లిక్ చేస్తే ప్రమాదాలు పొంచి ఉన్నాయని ఇలాంటి సమయంలో ఇంటర్నెట్ ద్వారా ఏదేని డౌన్‌లోడింగ్ చేసుకునే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.



## విద్యార్థుల చదువు పట్ల తల్లిదండ్రులు చొరవ చూపాలి

నెల్లికుదురు, నవంబర్ 19, ప్రభాతవార్త:
విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా వారి చదువు పట్ల నిరంతరం పరిరక్షణ ఉండాలని మండల విద్యా శాఖాధికారి రాములు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఇంద్రసేనారెడ్డి, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ మౌనేందర్, వార్డు సభ్యులు యాకయ్య, నాగయ్య, శాస్త్రి, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాగా చదువుకోవాలి

పాలకుర్తి, నవంబరు19 ప్రభాతవార్త :
విద్యార్థులు బాగా కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వావిలాల సర్పంచ్ గంటపద్మ భాస్కర్ అన్నారు. శనివారం మండలంలోని వావిలాల ప్రాథమిక పాఠశాలలో జరిగిన పీటీఎం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె హాజరై మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి కృషిచేయాలని అన్నారు. పీటీఎం సమావేశంలో 75మంది పేరెంట్స్ హాజరయ్యారు. కార్యక్రమంలో గంటారవీందర్ పీటీఎం ఆవశ్యకతను తెలిపి సమావేశానికి వరుసగా మూడసారు హాజరైన పేరెంట్స్‌ను మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్, తహసీల్దార్ పాల్‌సింగ్, ఎంపీడీవో అశోక్‌కుమార్ పాఠశాలల చైర్మన్‌లు కుమార్ శీల, లింగయ్యలు అభినందిస్తూ 20మందికి ప్రోత్సాహక బహుమతులు అందచేశారు. పాఠశాలలో చదువుతున్న 109మంది విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేశారు.

**- ప్రభుత్వ పాఠవాలల్లో నాణ్యమైన విద్య..:**
**బచ్చన్నపేట..:**

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నారని మండలంలోని బండనాగారం గ్రామ సర్పంచ్ శివరాత్రి కవిత అన్నారు. శనివారం పేరెంట్స్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే ఉత్తమ బోధన లభిస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోకి పంపించాలని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బంగారం లక్ష్మయ్య, ఎస్ఎంసీ చైర్మన్ గూడెం ప్రభాకర్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి

**గూడూరు/కేసముద్రం, నవంబర్ 19, ప్రభాతవార్త**

దివంగత భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో శనివారం గూడూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రధానిగా ఇందిరాగాంధీ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ గూడూరు బ్లాక్, మండల అధ్యక్షులు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామి, యాకుబ్‌పాషా, శ్రీపాల్‌రెడ్డి, వంటి స్వామి, శివరాత్రి సంపత్, వెంకన్న, శ్రీనివాస్‌లతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**కేసముద్రంలో.....**

కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం కేసముద్రంలోని గాంధీ సెంటర్‌లో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 105వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ ప్లెక్సీకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ నాయకులు చిరగాని సారయ్య, అయూబ్‌ఖాన్, తండ వెంకటేశ్వర్లు, బాలునాయక్, సత్యానందం, కళ్యాణ్, శ్రీహరి, విజేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, నేతాజి, శ్రీనివాస్, యాదగిరి పాల్గొన్నారు.



## మహిళ హత్య కేసులో ఐదుగురి అరెస్టు

### 2 ద్విచక్రవాహనాలు, 4 సెల్ ఫోన్లు స్వాధీనం

**కేసముద్రం, నవంబర్ 19, ప్రభాతవార్త**

మండలంలోని వెంకటగిరి గ్రామంలో ఈనెల 17 రాత్రి కత్తి అమృత (45) అనే వివాహితను గొడ్డలితో నరికి దారుణంగా హత్య చేసిన సంఘటనలో అదే గ్రామానికి చెందిన ఐదుగురిని శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు మహబూబాబాద్ రూరల్ సిఐ రవికుమార్ తెలిపారు. కేసముద్రం పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరెస్టు వివరాలను వెల్లడించారు. వెంకటగిరి గ్రామానికి చెందిన కంచ మల్లేష్ అతని సోదరులు, మిత్రుడు కలిసి పథకం ప్రకారం అమృతను హత్య చేసినట్లు సిఐ తెలిపారు. వెంకటగిరి గ్రామానికి చెందిన కత్తి సురేందర్ అదే గ్రామానికి చెందిన కంచ మల్లేష్ కూతురుతో సన్నిహితంగా ఉంటున్న విశయం తెలుసుకొని మల్లేష్ తన కూతురు వివాహం చేసాడని, ఆ తర్వాత కూడా సురేందర్ అదే విధంగా వ్యవహరిస్తున్నట్లు తెలుసుకున్న మల్లేష్ సురేందర్‌పై పగ పెంచుకున్నాడని సిఐ తెలిపారు. అదేవిధంగా సురేందర్ అన్న భార్య రజిని అలియాస్ సుధ తన భర్తతో గొడవల కారణంగా గత కొంతకాలంగా వీరికి దూరంగా ఉంటున్న క్రమంలో ఆమె కూడా వీరిపై కోపంతో ఉందని తెలిపారు. వీరంతా ఒక్కటై సురేందర్‌ను చంపాలనుకొని ప్రణాళికా రచనలో ఉండిపోయారని, ఈలోగా ఈనెల 17న సురేందర్, ఉపేందర్‌లు తమ తల్లి అమృతతో కలిసి పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన కౌన్సిలింగ్‌కు హాజరై ఆ సాయంత్రం ఇంటికి వెళుతున్న క్రమంలో కంచ మల్లేష్ అతని సోదరులు, మిత్రుడు రెండు ద్విచక్రవాహనాలపై వెంబడించి సురేందర్‌పై దాడికి యత్నించారని, అతడు అక్కడి నుండి తప్పించుకొని పారిపోగా అమృతను గొడ్డలితో నరికి హత్య చేసారని సిఐ తెలిపారు. హతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరిపి హత్య సంఘటనలో నిందితులుగా ఉన్న కంచ మల్లేష్, కంచ రమేష్, కంచ కుమారస్వామి, దుండె మధుకర్, కత్తి రజని అలియాస్ సుధలను శనివారం అరెస్టు చేసి వారి నుండి రెండు ద్విచక్రవాహనాలు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు సిఐ రవికుమార్ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కేసముద్రం ఎస్‌ఐ రమేష్‌బాబుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



## పల్లె పల్లెకు ముదిరాజ్ జెండా

**బచ్చన్నపేట, నవంబరు19 ప్రభాతవార్త :**

మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన ముదిరాజ్ మహాసభ సమావేశంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు గంగరబోయిన ఉప్పలయ్య మాట్లాడుతూ నవంబరు 21న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం,



తెలంగాణ ముదిరాజ్ మహాసభ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో ముదిరాజుల జెండా ఆవిష్కరణ చేయాలని ఆయన అన్నారు. ఈసందర్భంగా విద్య, ఉద్యోగాల్లో అనేక తరాలుగా జరుగుతున్న అన్యాయ నివారణకోసం బీసీడీ నుంచి ఏలోకి మార్చే ప్రక్రియను బీసీ కమిషన్ ద్వారా చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ మండల అధ్యక్షుడు గంగరబోయిన ఉప్పలయ్య, ఉపాధ్యక్షుడు ఎద్దునాగము, ప్రధాన కార్యదర్శి గిరబోయిన బాలసిద్దులు, యువజన సంఘం అధ్యక్షులు నీల రమేష్, మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షుడు వద్ది వెంకటయ్య, పిట్టల రాములు, పిట్టల రమేష్, వొద్ది ఎల్లయ్య, ఎద్దురమేష్, పిట్టల నర్సింహులు, పిట్టల కరుణాకర్, పిట్టల చంద్రయ్య, నీల కరుణాకర్ పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ గుండాల దాడి అమానుషం

**స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు19 ప్రభాతవార్త :**

ఎంపీ అరవింద్ ఇంటిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ శనివారం స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద బీజేవైఎం మండల అధ్యక్షులు నునావత్ రాజ్‌కుమార్ నాయక్ ఆధ్వర్యంలో టీఆర్ఎస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పూంద్రు నవీన్‌రెడ్డి మాట్లాడుతూ ఎంపీ అరవింద్ ఇంటిపై తెరాస గుండాలు దాడిచేయడం అప్రజాస్వామికమని, సీఎం కేసీఆర్ మార్గనిర్దేశంతో ప్రతిపక్ష నాయకుల ఇళ్లలో చొరబి దాడులు చేసే సంస్కృతి తెలంగాణలో రావడం బాధాకరం అన్నారు. ఎంపీ అరవింద్ ఇంటిమీద చేసిన దాడికి కేసీఆర్ పూర్తిబాధ్యత వహించి క్షమాపణ చెప్పాలని నవీన్‌రెడ్డి డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు భానుచందర్, అధికారప్రతినిధి శ్రీకాంత్, బీజేపీ జఫర్‌గఢ్ మండల ప్రధాన కార్యదర్శి నాగేష్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సూర్యతేజ, నాయకులు సురేష్, చిలువేరు శ్రీకాంత్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో సుంకరి భిక్షపతి, శ్రీధర్, మహేష్, రాజు, రాజ్‌కుమార్, మణిరాజ్, సాయిప్రశాంత్, సతీష్, ఉపేందర్, అభిరామ్, పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్లకు ఆర్థికసాయం

**రఘునాథపల్లి, నవంబరు19 ప్రభాతవార్త :**

మండలంలోని ఖిలాషాపురం గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ బండారి లక్ష్మణ్ తండ్రి ఇటీవల మృతిచెందగా రఘునాథపల్లి ఫోటోగ్రాఫర్ యూనియన్ మండల అధ్యక్షులు ముప్పిడి సాంబ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి క్వింటాల్ బియ్యం ఆర్థికసాయం అందించారు. ఆ కుటుంబానికి ఫోటోగ్రాఫర్ యూనియన్ నుంచి ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.






## మరుగుదొడ్ల ఆవశ్యకతపై అవగాహన

**గూడూరు, నవంబర్ 19, ప్రభాతవార్త**

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంట్లో మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, వ్యక్తిగత-పరిసరాల పరిశుభ్రతను పాటించాలని



గూడూరు సర్పంచ్ రమేష్‌నాయక్ కోరారు. గూడూరులో శనివారం మహిళలతో నిర్వహించిన స్వచ్ఛరన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిర్మించుకున్న మరుగుదొడ్లను సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు కూడా నిర్మించుకోవాలని, తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి పెట్టుకొని ఇంటిముందుకు వచ్చే గ్రామపంచాయతి ట్రాక్టర్‌లో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం రవీందర్, సిసి రమేష్, మహిళలు పాల్గొన్నారు

## ముదిరాజుల సంక్షేమానికి కృషి చేయాలి

**కేసముద్రం, నవంబర్ 19, ప్రభాతవార్త**

ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన నీలం దుర్గేష్ సిఎం కెసిఆర్ సహకారంతో ముదిరాజుల సంక్షేమం కోసం కృషి



చేయాలని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ మర్రి నారాయణరావు కోరారు. ఇటీవలే రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన దుర్గేష్‌ను శనివారం కేసముద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో చైర్మన్ మర్రి నారాయణరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికుడైన దుర్గేష్ రాష్ట్రస్థాయి పదవిని అలంకరించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డితో పాటు నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురంలో యునాని వైద్య శిబిరం

**గూడూరు, నవంబర్ 19, ప్రభాతవార్త**

మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో శనివారం యునానీ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 128 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగిందని, 20 మందికి మలేరియా ఇతర వ్యాధులకు సంబంధించి రక్త నమూనాలు సేకరించడం జరిగిందని వైద్యాధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జలుబు, ఒళ్లు నొప్పులు, శారీరక శక్తికి యునాని మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. గ్రామ పంచాయతి కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ శిబిరంలో వైద్యాధికారులు కిరణ్ కుమార్, శ్వేత, పారామెడికల్ సిబ్బంది



# ఓటరు జాబితా పారదర్శకంగా ఉండాలి

## ఓటర్ రోల్ పరిశీలకులు భారతి నాయక్



ములుగు టౌన్, ప్రభాతవార్త

ఓటరు జాబితాలో ఓటరు నమోదు మార్పు, చేర్పులకై నిర్వహిస్తున్న స్పెషల్ సమ్మరి రివిజన్ కార్యక్రమాన్ని ఓటర్లతో పాటు పొలిటికల్ పార్టీలు సద్వినియోగం చేసుకోవాలని ఓటరు రోల్ పరిశీలకులు భారతి నాయక్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ పందిరంలో ఓటరు రోల్ పరిశీలకులు భారతి నాయక్, కలెక్టర్ ఎస్.కృష్ణ ఆదిత్యతో కలిసి ఆల్ పార్టీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతి నాయక్ మాట్లాడుతూ సమాజంలో ప్రతిఒక్కరూ ఓటు హక్కును కలిగి ఉండాలని జనవరి 1, 2023 నాటికి 18 నిండిన ప్రతిఒక్కరూ ఓటుహక్కు కోసం పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. ఎన్నికల సంఘం ప్రతి సంవత్సరం స్పెషల్ సమ్మరి రివిజన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తు ఉంటుందని అన్నారు. ఓటరు జాబితా పారదర్శకంగా ఉండేందుకు పొలిటికల్ పార్టీ తరుపున ప్రతి పోలింగ్ బూత్‌కు ఒక బూత్ లెవల్ అసిస్టెంట్‌ను నియమించుకోవాలని సూచించారు. బిఎల్ఓ, బిఎల్ఏలు సమన్వయంతో పనిచేసి తప్పులు లేని ఓటరు జాబితాను సిద్ధం చేసుకోవచ్చని తెలిపారు. అన్ని పొలిటికల్ పార్టీలు ప్రత్యేకంగా దృష్టిసారించి బూత్ లెవల్ అధికారులకు సహకరించాలని సూచించారు. వచ్చిన ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు చూసుకోవాలని ఈ ఆర్ఓలను ఆదేశించారు. 18 నిండిన వారందరికీ ఓటుహక్కును కల్పించుటకు కళాశాలలో క్యాంపెయిన్ నిర్వహించాలన్నారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ఓటు నమోదుపై ప్రచారం చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం జనాభా 2,94,671 మందికి 302 పోలింగ్ కేంద్రాలలో 2,08,140 మంది ఓటు హక్కు కల్పిస్తూ జాబితా డ్రాఫ్ట్ సిద్ధం చేశామని, వీటిలో 1,05,369 మంది పురుషులు, 1,02, 762 మంది మహిళలు, థర్డ్ జెండర్ 09 మంది ఉన్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 657 మంది నూతన ఓటర్లను గుర్తించి నమోదు చేశామని అన్నారు. జిల్లాలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా అన్ని కాలేజీలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించే వారిచే ఓటరు హెల్ప్‌లైన్ యాప్ ద్వారా నమోదు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ నెల 26,27న ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తామని వివరించారు. ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు చేసుకునుటకు అవకాశం కల్పించినందున అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూత్ లెవల్ అధికారులు ముసాయిదా ఓటరు జాబితాల్లో అందుబాటులో ఉంచి దరఖాస్తులు అధికారులు స్వీకరిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ గణేష్, డీఆర్వో రమాదేవి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆహారభద్రత చట్టం పక్కాగా అమలుకు చర్యలు



## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :

జాతీయ ఆహారభద్రత చట్టం 2013 అమలుతీరు సమీక్ష సమావేశం శనివారం జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సీనియర్ సివిల్‌జడ్జి ఆంజనేయులు, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ పౌరునికి నాణ్యమైన బలవర్ధకమైన ఆహారం అందించడం జాతీయ ఆహార భద్రత చట్టం ఉద్దేశమని అందులో భాగంగానే జిల్లాలో అంత్యోదయ, ఎఫ్ఎస్‌సి, అన్నపూర్ణ, రేషన్‌కార్డులు మొత్తంగా (1,61,235), కేజీబీవీ12, యుఆర్ఎస్1, మోడల్‌స్కూల్ 7, వెల్ఫేర్ హాస్టల్స్ ఎస్సీ18, ఎస్టీ10, బీసీ22, మైనార్టీ 3, అంగన్‌వాడీ 695కేంద్రాలకు, గర్భిణీలకు, పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మూడుగోదాముల ద్వారా రేషన్ దుకాణాదారులు బలవర్ధకమైన ఆహారం బియ్యంపంపిణీ చేస్తున్నామన్నారు. ఎక్కడైనా అందకపోతే నేరుగా 9121212155నంబర్‌కు కాల్‌చేసి ఫిర్యాదులు చేయాలన్నారు. కార్డు దారులకు బయోమెట్రిక్, ఐరీష్ విధానం ద్వారా మాత్రమే పంపిణీ చేస్తున్నట్లు, పోర్టబిలిటి ద్వారా వినియోగదారులకు ఎక్కడైనా రేషన్ బియ్యం తీసుకునే విధగా వన్ నేషన్ వన్‌రేషన్ ద్వారా వలసకూలీలు, గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు వలసవెళ్లిన కూడా రేషన్ సరుకులు తీసుకునే అవకాశం ఉందని చెప్పారు. నాణ్యమైన ఆహారం తీసుకోవాలని మాంసాహారము మంచినీళ్లు పాలు ఇవన్నీకూడా మంచిగా తీసుకోవాలని, అలాగే ఆకుకూరలు, పండ్లు తీసుకోవాలని హాస్టల్, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన సమయాల్లో వడ్డించే సమయంలో పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సీనియర్ సివిల్ జడ్జి ఆంజనేయులు మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అందుబాటులో న్యాయసేవలు అందాలని అందుకు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆర్టికల్ 21ప్రకారం రైట్‌టు ఫుడ్ అనే అంశాన్ని ప్రజలకు తెలియచేయాలని ఆంజనేయులు చెప్పారు. జాతీయ ఆహార భద్రత చట్టంలోని ముఖ్యఅంశాలు ఒకటి ఉచిత న్యాయసేవలు ప్రజల్లో న్యాయసేవల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. విజిలెన్స్ కమిటీ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. అలాగే సోషల్ ఆడిట్ ద్వారా తనిఖీలు నిర్వహించాలని చెప్పారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో జి.రాంరెడ్డి, డీఎస్‌వో ఎం.రోజారాణి, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎ.మహేందర్, సీపీఓ ఇస్మాయిల్, డీఈవో కె.రాము, బీసీ సంక్షేమ అధికారి రవీందర్, డిఎం. సంధ్యారాణి, రేషన్‌డీలర్లు, న్యాయవాదులు, విజిలెన్స్ కమిటీ సభ్యులు అంగన్‌వాడీ, స్వయంసహాయక సంఘాలు, జిల్లా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబానికి కార్మిక నాయకులు అండగా

## రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్

మామునూర్ నవంబర్19 ప్రభాతవార్త:

బిఎన్ఆర్‌కెఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి రసమల్ల కొంరయ్య సోదరుడు భవణ నిర్మాన కార్మికుడిగా పని చేస్తున్న రసమల్ల నర్సింగారావు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వేముల కొండ సంపత్ హన్మకొండ, వరంగల్ జిల్లాల కార్మిక నాయకులతో కలిసి తన స్వగ్రుహం రఘునాథ్ పల్లి మండల



కేంద్రంలోలి వెల్లి గ్రామానికి వెల్లి మృత దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి సంతాపం ప్రకటించారు. మృతునకి ఇద్దరు ఆడపిల్లలు ఒక అబ్బాయి ఉన్నాడని వారి కుటుంబానికి ప్రభత్వం ఆర్థికంగా ఆదుకోవాలని సంఘం తరుపున సహాయ సహాకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ కన్వీనర్ చిలువేరు రాజేందర్, హన్మకొండ జిల్లా కార్యదర్శి కాళేశ్వరం రాజేందర్, జిల్లా ప్రచార కార్యదర్శులు జెరిపోతుల బిక్షపతి, వంగాల సంపత్, తదితర కార్మికులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికోండ రాజయ్య

వేలేర్ నవంబర్ 19 ప్రభాతవార్త:

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికోండ రాజయ్య అన్నారు. శనివారం మండలంలోని శాలపల్లి సర్పంచన మోహన్ ఆధ్వర్యంలో ప్రారంభంచిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వ మోహం చాటేసినా సిఎం కేసిఆర్ ప్రజాశ్రేయస్సే ప్రదానంగా వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిప కేసిరెడ్డి సమ్మిరెడ్డి, జట్పిటిసి చాద సరిత విజేందర్ రెడ్డి, వైస్ ఎంపిపి ఆంగోతు సంపత్, జిల్లా ఆత్మ చైర్మన్ కీర్తి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు మరిజె నర్సింగారావు, ఎంపిటిసి బాల్లె వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ వెంకన్న, స్థానిక ప్రజలు ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమికి హద్దుల గుర్తింపు

## వార్తకు స్పందన



ప్రభాతవార్త ప్రతినిధి- వరంగల్:

వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో మహబూబాబాద్ ప్రధాన రహదారి ప్రక్కన సర్వే నెంబర్ 215 ప్రభుత్వం భూమిపై రియాల్టర్ల కన్ను పడిందని వార్త పత్రికలోప్రచురించగా విచారణ చేపట్టిన తమసీల్దార్ డిఎస్ వెంకన్న సర్వే చేసి ప్రభుత్వ భూమిని తెలడంతో నిర్ధారించిన తహసీల్దార్ వెంకన్న శుక్రవారం రోజున ఇట్టి స్థలం ప్రభుత్వ భూమి ఎవరైనా అమ్మిన కొన్న వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరేందర్, విఆర్ఏలు రవి, అవోక్, ఖాసీం, నాగరాజు తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

# 69వ అఖిల భారత సహకార వారోత్సవాలు



నర్సంపేట, నవంబర్ 19, ప్రభాతవార్త

69వ అఖిల భారత సహకార వారోత్సవాల్లో భాగంగా వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. అందులో జిల్లా కలెక్టర్ బి.గోపి(ఐఎఎస్) మరియు జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి చేతుల మీదుగా జిల్లాలో ఉత్తమ సొసైటిలుగా ప్రశంసపత్రాలను మరియు షీల్డ్‌లను పిఎసీఎస్ నర్సంపేట అధ్యక్షులు మరాల మోహన్ రెడ్డి అండ్ సీఈఓ జక్కుల మధు అందుకున్నారు.

# ప్రజా సంక్షేమం లక్ష్యంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుంది

## వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్

హసన్‌పర్తి నవంబర్19 ప్రబాతవార్త:

దేశంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలబడేది టిఆర్ఎస్ ఏకైక ప్రభుత్వమేనని వరంగల్ జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. శనివారం మండలంలోని వివిద గ్రామాలకు చెందిన 76మంది కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు సుమారు 76లక్షల రూపాయలు, సిఎం రిలీఫ్ పండ్ 14మంది లబ్ధిదారులకు 464000విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదప్రజలకు ఎంతో ఉపయోగ పడుతున్నాయని, కళ్యాణ లక్ష్మి, షాదీముభారఖ్ పథకంతో రాష్ట్రంలోని ఎంతో మంది పేద కుటుంబాల ఆడపిల్లలకు పెండ్లి హారం తగ్గిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే టిఆర్ఎస్ ల్యోమని ఈ సంధర్బంగా తెలిపారు.

